07-10-25 Samayam_Layout 1 10/7/2025 4:58 AM Page 1

STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 07 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 7 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలుగా మద్దతు అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధుల బృందంముఖ్యంగా పరిశ్రమల స్థాపన గురించి చర్చించేందుకు హైదరాబాదులో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యింది. ఈసమావేశంలో ఎలి లిల్లీ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్,లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ పాల్గొన్నారు. ఎలి లిల్లీ సంస్థ హైదరాబాద్‌లో పరిశ్రమ స్థాపించడానికి ముందువచ్చి,రూ.9,000 కోట్లతో ఒక ప్లాంట్, క్వాలిటీ సెంటర్ ఏర్పాటు చేసే తమ సిద్ధాంతాన్ని ప్రకటించింది.

## పరిశ్రమలు పెట్టే వారికి

# సహకారం

### హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం

### రూ.9 వేల కోట్ల భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం

### సీఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ



**హైదరాబాద్, అక్టోబర్ 6 :** తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్ర ముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రి న్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మం ఓత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ప్లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటు కు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సం స్థను సీఎం అభినందించారు.ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవ సరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు

మిగతా 2 లో

## స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ

# సేవకులే

### పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులు




జనవరి 1 నాటికి ఏపీని జీరో వేస్ట్

తిరుమల పవిత్రతను గత పాలకులు దెబ్బతీశారని ఆరోపణ

స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో చంద్రబాబు

**విజయవాడ :** స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్నచూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కిచెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ స్వచ్ఛతను

మిగతా 5 లో

## బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేక

# పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్

మిగతా 2 లో

## 42శాతం రిజర్వేషన్లకు

# కట్టుబడి ఉన్నాం

### సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం

### ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం

3



# ఉద్యోగులను మోసం చేశారు

### ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు

ఉద్యోగుల విషయంలో కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని జగన్ ఆరోపణ

ఎన్నికల హామీలను విస్మరించారంటూ తీవ్ర విమర్శలు

పీఆర్సీ, ఐఆర్, డీఏ బకాయిల ఊసే లేదని ధ్వజం




**నంబర్ వన్-అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వారిని నమ్మించి మోసం చేస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉద్యోగుల సంక్షేమాన్ని

మిగతా 5 లో



# రేవంత్ కటింగ్ మాస్టర్

రిబ్బన్ కట్ చేయడం లేదంటే.. పథకాలు కట్ చేయడం

మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు

సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

03

రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని, కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

14న కౌంటింగ్.. ఫలితం

04






# సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

02

- చీఫ్ జస్టిస్‌పై న్యాయవాది దాడికి యత్నం
- తీవ్రంగా ఖండించిన మోదీ, రాహుల్
- దేశ చరిత్రలో ఇదో చీకటి రోజు : సీఎం రేవంత్

# వైద్యశాస్త్రంలో విశేష కృషి

- ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన

02

07-10-25 Samayam_Layout 1 10/7/2025 4:58 AM Page 2





# వైద్యశాస్త్రంలో విశేష కృషి

## ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ అమెరికాకు చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

# సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

## చీఫ్ జస్టిస్‌పై న్యాయవాది దాడికి యత్నం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ న్యాయవాది యత్నించాడు. ఈ ఊహించని పరిణామంతో అక్కడున్నవారంతా కలవరపాటుకు గురయ్యారు. సుప్రీంకోర్టులో కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. ఈ ఘటనపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. అనంతరం తన విచారణను కొనసాగించారు. ఘటనకు కారణమైన న్యాయవాదిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

### జస్టిస్ గవాయ్‌తో మాట్లాడిన ప్రధాని మోదీ

మరోవైపు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌తో మాట్లాడారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. సర్వోన్నత న్యాయస్థాన ప్రాంగణంలోనే సీజేఐపై దాడి ప్రతి ఒక్క భారతీయుడిని ఆగ్రహానికి గురి చేసిందని అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పిన ఆయన, ఇలాంటి చర్యలకు సమాజంలో చోటు లేదని తెలిపారు. ఇలాంటి కఠిన పరిస్థితుల్లోనూ సీజేఐ గవాయ్ చూపిన శాంతియుత ధోరణిని ప్రశంసించిన మోదీ, న్యాయం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను ఇది చాటుతుందన్నారు. సీజేఐ గవాయ్‌పై దాడిని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది.


### దేశ చరిత్రలో ఇదో చీకటి రోజు : సీఎం రేవంత్ వెల్లడి

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి బెదిరించడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటించిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు రాసుకొచ్చారు..సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానించారు. అనంతరం కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని జస్టిస్ గవాయ్ కోరారు.

# రాయదుర్గంలో ఎకరా 177కోట్లు

## వేలంలో అత్యధిక ధరకు అమ్మకం

**హైదరాబాద్,అక్టోబర్ 6:** టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరోవైపు తెలంగాణ హౌజింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో కూడా రికార్డు ధర నమోదైంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది.





# పరిశ్రమలు పెట్టే వారికి అన్నిరకాల మద్దతు

మొదటి పేజీ తరువాయి

మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి. హైదరాబాద్‌లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

# హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం

మొదటి పేజీ తరువాయి



తరపు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

# 42శాతం రిజర్వేషన్లకు ధోకా లేదు

## సుప్రీం తీర్పు శుభపరిణామం ● పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, అక్టోబర్ 6:** బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు.సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల పెంపును అడ్డుకునే ఉత్సాహాన్ని బీసీలు గమనిస్తున్నారని మహేష్ పేర్కొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడీ కార్డులు పంపిణీ


## ఈసీకి ఫిర్యాదు చేసిన ఎంపీ రఘునందన్

**హైదరాబాద్, అక్టోబర్ 6:** ఎన్నికల కమిషన్‌కు ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. ఓటర్ కార్డులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేయడంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచిపెట్టే దుకాణం పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు.. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎలా వెళ్లాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, జీహెచ్ఎంసీ కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ రఘునందన్ నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీకి ఎలా అర్హుడు అవుతాడని రఘునందన్ మండిపడ్డారు. 'నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇచ్చారా? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేస్తామంటే గగ్గోలు పెడుతున్న మేధావులు ఇలాంటి వాటి మీదా స్పందించాలని తెలిపారు. ఎస్ఐఆర్ చేస్తామంటే ఓట్ల చోరీ అంటున్నారని, ఇది ఐడీ కార్డుల చోరీనా? అని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ ఐడీ కార్డులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో కార్డుల పంపిణీపై వెంటనే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్,అక్టోబర్ 6:** అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతిచెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండగుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల్‌గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలుసుకున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారుడు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. చంద్రశేఖర్ చనిపోయాడన్న వార్త తెలిసి 48 గంటలు గడువకముందే అమెరికాలో మరో హైదరాబాదీ మృతిచెందడం గమనార్హం. కోటి ఆశలతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లిన



హైదరాబాద్ విద్యార్థి విగతజీవిగా మారాడు. తమ కుటుంబంలో వెలుగు నింపుతాడనుకున్న కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. హైదరాబాద్‌లో బీడీఎస్ చదివి ఎండీఎస్ చదివేందుకు అమెరికా వెళ్లిన మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్(27) డాలస్‌లో దుండగుడి కాల్పుల్లో మరణించాడు. ఫుల్‌టైమ్ జాబ్ కోసం వెతుక్కుంటూనే డాలస్‌లోని గ్యాస్ ఫిలింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(నల్లజాతీయుడు) అకస్మాత్తుగా వచ్చి, కాల్పులు జరిపినట్లు తెలిసిందని చంద్రశేఖర్ తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో తమ కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడని యూఎస్ అధికారులు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఘటనపై అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని కోరినట్లు చెప్పారు. పెద్ద చదువులు చదువుకొని గొప్పగా తిరిగి వస్తారనుకున్న తమ కుమారులు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి.

# 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

- సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం
- ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కమిటీ ద్వారా సమీక్షించి క్యాబినెట్ అనుమతి తీసుకొని దాన్ని అసెంబ్లీలో పెట్టి అన్ని రాజకీయాల పార్టీల ఏకగ్రీవ నిర్ణయంతో చట్టాన్ని గవర్నర్‌కు పంపించామని తెలిపారు. గవర్నర్ రాష్ట్రపతికి పంపించారన్నారు. అయితే దీనిపై కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళ్తున్నారని మండిపడ్డారు. రాష్ట హైకోర్టులో వాదనలు జరిగాయని.. ఎన్నికల నోటిఫికేషన్‌కు వెళ్లొచ్చని చెప్పారని మంత్రి వెల్లడించారు. హైకోర్టులో ఈకేసుపై 8వ తేదీ విచారణ జరగాల్సి ఉందని.. ఈ లోపే వారు సుప్రీంకోర్టుకు వచ్చారన్నారు. న్యాయబద్ధంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీ వచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంలో కేసు ఉన్నందున ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని పిటిషన్ దాఖలైంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ముందు కేసు విచారణకు రాగా పిటిషన్‌ను ధర్మాసనం విచారించేందుకు తిరస్కరించింది. దీంతో మంత్రులు సుప్రీం నిర్ణయాన్ని స్వాగతించారు.

# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్

- రిబ్బన్ కట్ చేయడం లేదంటే.. పథకాలు కట్ చేయడం
- మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు
- సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 6 :** రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్దత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారు. రెండు నెలల పింఛన్ ఎగ్గొట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి గ్రామంలో పంచాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయండి. కల్యాణ లక్ష్మి పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ ఎన్నికల ముందు రజిని కాంత్ తర్వాత గజిని కాంత్ లా అయ్యాడు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసి సుందరికరణ కోసం నిధులు ఉంటాయి. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా' అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# మీలాగా మాటలు కాదు చేతల ప్రభుత్వం మాది

- మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం
- మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం
- శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి




**హైదరాబాద్,అక్టోబర్ 6:** మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్లిపోయిన హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లిస్తున్నాంఅని మండిపడ్డారు. నిత్యం మా ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అని, రేయింబవళ్లు పనులు వేగంగా జరుగుతున్నాయని కోమటిరెడ్డి చెప్పకొచ్చారు. 'సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్ట్రాల్లో కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం. నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శుభాశీస్సులు' అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.



# మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసు

## ట్రాప్‌హౌజ్ పార్టీపై పోలీసుల ముమ్మర దర్యాప్తు

**వికారాబాద్,అక్టోబర్6 :** మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ట్రాప్ హౌస్ పార్టీలో ఆర్గనైజర్లు, డీజే ప్లేయర్లు సహా 65 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సమాచారంతో 59 మంది యువతి, యువకులు పార్టీకి వచ్చారు. 22 మంది మైనర్లు ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు పార్టీ నిర్వహించినట్లుగా గుర్తించారు. ఇషాన్ ఇటీవలే కెనడా నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్‌హౌస్ పేరిట పేజీ క్రియేట్ చేశాడు. అక్టోబర్ 4న చెర్రీవోక్స్ ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించాడు. ఒక్కరికైతే రూ. 1,600, జంటగా వస్తే రూ. 2,800గా ధర నిర్ణయించాడు. ఇన్‌స్టాలో ఇది చూసిన మైనర్లు పార్టీకి సిద్ధమయ్యారు. మత్తులో జోగుతున్న సమయంలో రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. పార్టీలో పాల్గొన్న వారికి నిర్వహించిన డ్రగ్ పరీక్షలో ఇద్దరు మైనర్లు గంజాయి తీసుకున్నట్టు నిర్ధరణ అయింది. ఆరుగురు నిర్వాహకులను, 6 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మొయినాబాద్ ఠాణాలో అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జూబ్లీహిల్ టికెట్ బీసీకే దక్కుతుంది

## మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వందశాతం బీసీకే సీటు వస్తుందనే నమ్మకం తనకు ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పర్యటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణేశ్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తోందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళ్లుగా దూరమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. షెడ్యూల్ కూడా రావడంతో అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి వెళతామన్నారు. ఇదిలావుంటే 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో సోమవారం విచారణ జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ , దవే వాదనలు వినిపించారు. ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి ఆదివారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది

# జూబ్లీహిల్స్‌పై బీజేపీ కసరత్తు

## నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ



**హైదరాబాద్, అక్టోబర్ 6:** బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజవర్గం నుంచి సమాచారం సేకరించారు. ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపించనుంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో జూటూరు కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు ఉప ఎన్నిక టికెట్ దక్కుతుందా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనకు టికెట్ ఇవ్వని పక్షంలో జూటూరు కీర్తి రెడ్డికి టికెట్ దక్కే అవకాశముందని సమాచారం. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న లంకల దీపక్ రెడ్డి, జూటూరు కీర్తిరెడ్డిలో ఒకరు జూబ్లీహిల్స్ ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓవైసీపై పోటీ చేసి ఓడిపోయిన మాధవి కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇకపోతే అభ్యర్థి ఎంపికతో పాటు, గెలిపించుకోవడం బీజేపీకి ముఖ్యంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాంచంద్రరావుకు సవాల్‌గా మారనుంది. త్రీమెన్ కమిటీ తీసుకునే నిర్ణయం ఆధారంగా ఎంపిక జరుగనుంది.

# పెట్రోల్ బంకు వద్ద కారులో మంటలు

## అప్రమత్తం అయి మంటలు ఆర్పిన సిబ్బంది

**హైదరాబాద్,అక్టోబర్ 6:** హైదరాబాద్ పంజాగుట్టలో పెద్ద ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంకులో కారులు సడెన్ గా మంటలు చెలరేగటంతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే అలర్ట్ అయిన సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సోమవారం పెట్రోల్ కొట్టించడానికి వచ్చిన కార్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన పెట్రోల్ పంపు సిబ్బంది.. అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పేశారు. దీంతో పెట్రోల్ బంకుకు ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. పెట్రోల్ బంక్ లో ఉన్న కార్ లో మంటలు రావడంతో సిబ్బంది, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. మంటలను చూసి వాహనదారులు దూరంగా పరిగెత్తారు. మంటలను ఆర్పిన వెంటనే కార్ ను పెట్రోల్ బంక్ నుండి బయటికి తీసుకెళ్లారు. పంజాగుట్ట లోని ఎర్రమంజిల్ లో ఉన్న పెట్రోల్ బంకులో ఈ ప్రమాదం జరిగింది.

07-10-25 Samayam_Layout 1 10/7/2025 4:59 AM Page 4



## సంపాదకీయం



# రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు!

ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి. ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్య్ర రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జడెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర

లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఎపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కొనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచేస్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బతీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దుచేయాలి. లేదా క్రమబద్ధీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనీకీ డబ్బులు లేకుండా వడ్డలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

- రెండు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం






**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్‌ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు. ఎస్‌ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### 14న కౌంటింగ్.. అదేరోజు ఫలితం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

### అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్


### జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ వెల్లడి




**హైదరాబాద్, అక్టోబర్ 6:** కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు పక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

# దూసుకెళ్తున్న బంగారం ధరలు

- 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420
- కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలకు చేరిక




**న్యూఢిల్లీ,అక్టోబర్ 6:** బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్‌కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనకాడుతున్నారు. దీంతో క్రయవిక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపు తున్నారని చెబుతున్నారు. పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్‌డౌన్ ఆజ్యం పోసింది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.



# ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తాం

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,అక్టోబర్ 6:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్‌పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

07-10-25 Samayam_Layout 1 10/7/2025 4:59 AM Page 5



# స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులే

మొదటి పేజీ తరువాయి

పాటించడంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేశారు చంద్రబాబు. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి విజేతలకు అవార్డులు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛాంధ్ర సంస్థలు, పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పరిశుభ్రంగా ఉంటే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ ఏ విధంగా ఉండాలనే దానిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కమిటీ ఏర్పాటు చేశారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. కంగ్రాట్స్ నారాయణ అంటూ సభాముఖంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఏడాదిలోనే మొత్తం క్లీన్ చేసినందుకు మంత్రి నారాయణకు, మున్సిపల్ శాఖకు అభినందనలంటూ వ్యాఖ్యానించారు. గతేడాది అక్టోబర్ 2కు రాష్ట్రంలో 85 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ పేరుకుపోయి ఉందని గుర్తుచేశారు. ఏం చేస్తారో తెలియదు.. కానీ వచ్చే అక్టోబర్ 2కు మాత్రం చెత్త పూర్తిగా ఎత్తేయాల్సిందే.. ఎలా ఊడుస్తారో ఊడ్చుకోమన్నానని చెప్పినట్లు చంద్రబాబు గుర్తుచేశారు. దృఢ సంకల్పంతో పనిచేసిన నారాయణకు అభినందనలు అంటూ.. ప్రశంసలు కురిపించారు. ఈ అక్టోబర్ 2 కంటే 15 రోజుల ముందుగానే మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ చెత్తను విజయవంతంగా తొలగించారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.




ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, కొలుసు పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, పలువురు ఉన్నతాధికారులు, తదితరులు హాజరయ్యారు. స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు విజయవాడలో స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు సీఎం అవార్డులు ప్రదానం చేశారు. 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులు, జిల్లా స్థాయిలో 1,257 అవార్డులు విజేతలకు అందించారు. స్వచ్ఛ మున్సిపాల్టీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో అవార్డులు ఇచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు అవార్డులు అందుకున్నాయి. మంగళగిరి –తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు సీఎం చేతుల మీదుగా అవార్డులు పొందాయి. స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లి జిల్లా చౌడువాడ, ప్రకాశం జిల్లా ఆర్ఎల్ పురం, కోనసీమలోని లోల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడప జిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె సీఎం

చేతుల మీదుగా అవార్డులు అందుకున్నాయి. స్వచ్ఛతకు పెద్దపీట వేసిన పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అవార్డులు అందించారు.

# విశాఖ ఉక్కు గాడినపడుతోంది...

### బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తాం: సీఎం చంద్రబాబు

**అమరావతి:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, మనుగడ కోసం పోరాడుతున్న విశాఖ ఉక్కు కర్మాగారం (ఆర్ఐఎన్ఎల్) మళ్లీ ప్రగతి పథంలోకి దూసుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితో కేవలం ఏడాది వ్యవధిలోనే ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం అద్భుతంగా మెరుగుపడిందని తెలిపారు. గతేడాది సెప్టెంబర్‌లో కేవలం 25 శాతంగా ఉన్న కెపాసిటీ వినియోగం, ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి ఏకంగా 79 శాతానికి చేరుకోవడం ప్లాంట్ పునరుజ్జీవానికి సంకేతంగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు అమరావతి సచివాలయంలో స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడానికి, దానిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉంది. ఏడాది కాలంలో సాధించిన ఈ ప్రగతి ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని అన్నారు. ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కించి, లాభాల బాట పట్టించాలంటే యాజమాన్యం, కార్మికులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని, ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్రం రూ.11,440 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ నిధులలో మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో, వాటిని వినియోగించి ప్లాంట్‌ను తిరిగి గాడిన పెట్టే పనులు వేగవంతమయ్యాయి. కేంద్రం నుంచి అందిన ఆర్థిక చేయూతకు, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు అందిస్తున్న సహకారం తోడవడంతో ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి సాధ్యమైందని అధికారులు సీఎంకు వివరించారు.

సాధించిన ప్రగతిని అభినందించిన ముఖ్యమంత్రి, భవిష్యత్ లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. "ప్రస్తుతం 79 శాతానికి చేరిన ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడో త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతానికి తీసుకెళ్లాలి. దీని కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలి" అని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తిరిగి పూర్వ వైభవం సంతరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

ప్లాంట్ పనితీరు, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కఠినమైన విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను స్వయంగా స్టీల్ ప్లాంట్‌పై సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. అదేవిధంగా, ప్రతి నెలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) స్థాయిలో సమీక్ష జరిపి, పురోగతి నివేదికను తనకు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జీవీఎన్ ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ



**బెంగళూరు :** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పుకొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల

భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి –సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.

# వర్షాల వల్లనే టమోటా ధరలపై ప్రభావం

### రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చెన్న



**అమరావతి :** టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు గరిష్టంగా రూ.18, కనిష్ఠంగా రూ.9, మోడల్ ధర రూ.12 గా ఉన్నాయి. టమోటా రేటు భారీగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారిని ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు టమోటా ఎగుమతి తగ్గిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని అచ్చెన్న పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్‌కు 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి టమోటా రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామన్నారు. పత్తికొండ మార్కెట్‌లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామన్నారు. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాప్తాడు మార్కెట్‌లో నిన్న టమాటా ధరలు గరిష్ఠం రూ.18 కాగా.. కనిష్ఠం రూ.9గా ఉందన్నారు. 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి కర్నూలు జిల్లాలోని పత్తికొండ మార్కెట్‌కు సరకు రాదన్నారు. దసరా సెలవుల దృష్ట్యా మరో 10 టన్నుల టమాటా అదనంగా చేరిందని తెలిపారు. రోడ్లపై రెండో గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు వర్షాల వల్ల ఎగుమతి తగ్గిందన్న ఆయన.. ఎడతెరిపిలేని వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని తెలిపారు.

# ఉద్యోగులను మోసం చేశారు



మొదటి పేజీ తరువాయి

గాలికొదిలేసి, భూ పందేరాలపైనే కేబినెట్ సమావేశాల్లో చర్చిస్తున్నారని ఆరోపించారు.

"అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతున్నా, మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. తీపి మాటలతో అరచేతిలో వైకుంఠం చూపి, ఇప్పుడు వారిని నడిరోడ్డుపై నిలబెట్టారు" అని జగన్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామన్న మధ్యంతర భృతి (ఐఆర్) ఊసే లేదని, మెరుగైన పీఆర్సీ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ప్రస్తావనే తీసుకురావడం లేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో వారం రోజుల్లోనే ఐఆర్ ప్రకటించడమే కాకుండా, పీఆర్సీ కమిషన్‌ను కూడా నియమించామని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పీఆర్సీ ఛైర్మన్‌ను తొలగించి, ఉద్యోగులకు జీతాలు పెరగకుండా అన్యాయం చేస్తోందని ఆరోపించారు.

ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డీఏలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని, పండుగలకు కూడా బకాయిలు చెల్లించకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారని జగన్ పేర్కొన్నారు. సీపీఎస్/జీపీఎస్‌పై ఆమోదయోగ్యమైన పరిష్కారం అని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా సమీక్ష జరపలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన జీపీఎస్ విధానాన్నే ఇప్పుడు కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు.

ఉద్యోగులకు పీఆర్సీ బకాయిలు, డీఏలు, జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటి కింద ప్రభుత్వం సుమారు రూ.31 వేల కోట్లు బకాయి పడిందని జగన్ ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఏ తేదీన జీతాలు వస్తాయో తెలియని దుస్థితికి ఉద్యోగులను నెట్టారని అన్నారు. తమ హయాంలో కరోనా సంక్షోభంలోనూ సకాలంలో జీతాలు ఇచ్చామన్నారు.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలోనూ ఈ ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని జగన్ విమర్శించారు. తమ ప్రభుత్వం 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభిస్తే, ఈ ప్రభుత్వం దానిని నిలిపివేసి వారి జీవితాలతో చెలగాటమాడుతోందని అన్నారు. దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు తాము తీసుకొచ్చిన ఆప్కాస్‌ను రద్దు చేసి, మళ్లీ పాత దోపిడీ విధానాన్ని తెస్తున్నారని మండిపడ్డారు. వాలంటీర్లకు రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చి, కుట్రపూరితంగా వారిని రోడ్డున పడేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఈహెచ్ఎస్ వాటాను కూడా ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆసుపత్రుల్లో వైద్యం అందడం లేదని, ఇది అత్యంత దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు.

# అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలి



మొదటి పేజీ తరువాయి

ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతినిధులను ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగుతోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచేయాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సీ సెంటర్ ఏర్పాటు చేయాలని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రత్యేక ప్రోత్సాహకాలను సైతం ఇస్తుందని భరోసా ఇచ్చారు. శ్రీసిటీలో ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్‌టీ టెలిమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. అలాగే, గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్లాట్‌ఫాం ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్టిమెంట్స్ అధిపతి సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఏపీ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారికి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమంపై కీలక సమావేశం



**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ అక్టోబర్ 6 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బాకీ కార్డు ఉద్యమం"ను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో మేడ్చల్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు గారి ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్యనాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మల్లా రెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి,మాధవరం కృష్ణరావు ,వివేకానంద గౌడ్, బండారి లక్ష్మా రెడ్డి, అలాగే మాల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లతో పాటు జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా మోసం చేసిందని, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు.ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని,వంచనను బయటపెట్టడానికి బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు రూపంలో ప్రజల్లోకి వస్తోందని పేర్కొన్నారు.

## దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి



● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, అక్టోబర్ 6 : ( సమయం న్యూస్ ) :** ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.



కాంగ్రెస్ బాకీ పత్రికను విడుదల చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

**పరిగి మున్సిపాలిటీ (మం)అక్టోబర్,06,(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని కుల్కచర్ల,చౌడపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ పిలుపును ఇచ్చిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను గ్రామాల్లో,పట్టణాల్లో ప్రజలకు వివరించాలని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో, మీ ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపును ఇచ్చిన కొప్పుల మహేష్ రెడ్డి.అత్యధిక స్థానాలు పరిగి నియోజకవర్గంలో గెలవబోతున్నాము అని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువకులు అందరూ,కలిసి కట్టుగా బీఆర్ఎస్ పార్టీ బలాపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

● జిల్లాలో అన్ని స్థానాల నుంచి పోటీ
● జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు.




**ఖమ్మం, అక్టోబర్ 6 : ( సమయం న్యూస్ ) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన బలాన్ని నిరూపించి, ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో మండల, జిల్లా నాయకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత. గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమవుతోంది. ఆ నిధుల విలువను ప్రజలకు తెలియజేయండి అని పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరేయడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. గ్రామీణ ప్రజలకు అందిస్తున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలి అన్నారు.వచ్చే ఎన్నికల్లో వార్డు సభ్యుల నుండి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ ఆధిపత్యం సాధించాలి. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి శ్రమతోనే విజయం సాధ్యమని తెలిపారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో కమిటీలను తక్షణం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో బూత్ వారీగా కార్యకర్తలను సమన్వయం చేయండి. స్థానిక నాయకులే ప్రజల విశ్వాసానికి ప్రతీక కావాలి. పార్టీ అభ్యర్థుల గెలుపు ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ విధానాలను ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే హామీలన్నీ విఫలమై ప్రజలను మోసం చేసింది. ఇక ప్రజలు మార్పు కోరుతున్నారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వం కావాలని ప్రతి కార్యకర్త హృదయపూర్వకంగా నమ్ముతూ శ్రమించాలి" అని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రధాని మోదీ ప్రభుత్వమే గ్రామీణ అభివృద్ధి కేంద్రంగా నిలుస్తోంది. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్ మిషన్, పీఎం కిసాన్ వంటి పథకాలు గ్రామీణ భారతాన్ని మారుస్తున్నాయి. ఈ పథకాల ప్రభావం ఖమ్మం జిల్లాలో కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విజయాలను ప్రజలకు వివరించాలి" అన్నారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు బీజేపీ పోటీ చేయనుందని ఆయన ప్రకటించారు.ఈ సారి ఖమ్మం జిల్లాలో అత్యధిక స్థానాల్లో కాషాయ జెండా ఎగురనుంది. ప్రజలు మార్పు కోరుతున్నారు. గ్రామాల నుంచి ప్రజాభిప్రాయం బీజేపీ వైపు మొగ్గుచూపుతోంది అని నమ్మకం వ్యక్తం చేశారు.కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఇవి రమేష్ కన్వీనర్ గా నిర్వహించిన ఈ సమావేశంలో బీజేపీ నేతలు గంట్యాల విద్యాసాగర్, వక్కలంక సుబ్రహ్మణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, మందడపు సుబ్బారావు, నున్న రవికుమార్ , పుల్లారావు యాదవ్, డాక్టర్ శీలం పాపారావు నంబూరి రామలింగేశ్వరరావు, వీరెల్లి రాజేష్, వేల్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫెడ్ లో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరపాలి

రైతు నేత,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి




**ఖమ్మం, అక్టోబర్ 6 : ( సమయం న్యూస్ )** ఆయిల్ ఫెడ్ సంస్థ లో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి అని, రైతు నేత మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. స్వర్ణ భారతి కళ్యాణమండపం లో ఆయిల్ పామ్ రైతుల రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుంబూరు మహేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది. సదస్సు లో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన సరైన పద్ధతి లో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వకపోవడం తో పాటు రైతులకు ఇబ్బందులు తలెత్తినప్పుడు భాధ్యత తో పరిష్కారం చేయకపోవడంతో రైతులు ఆయిల్ పామ్ సాగు కి రైతులు ముందుకు రావడం లేదని అన్నారు, భారత దేశంలో ఏభై లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం నేరవేరలంటే కేంద్ర ప్రభుత్వం పామాయిల్ ధర పడిపోకుండా కనీస మద్దతు ధర టన్నుకు ఇరవై ఐదు వేల రూపాయలు నిర్ణయం చేయాలని కోరారు. బహుళ జాతి సంస్థలు ఒత్తిడి కి లొంగిన ప్రభుత్వాలు పామాయిల్, పత్తి దిగుమతి సుంకం తగ్గింపు, లేదా పూర్తిగా ఎత్తివేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఆయిల్ ఫెడ్ రైతులకు సరఫరా చేసిన మొక్కలు జన్యు పరమైన లోపం తో గెలలు రాక ఐదు నుంచి ఏడు సంవత్సరాలు పెంచి తోటలు తొలిగించే పరిస్థితి ఏర్పడింది అని అలాంటి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు. ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు ప్రస్తావించేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు దృష్టి సారించాలని కోరారు

రైతు సంఘం నేతలు తుంబూరు మహేశ్వర రెడ్డి,బొంతు రాంబాబు మాట్లాడుతూ విదేశాల నుంచి ఆయిల్ పామ్ మొలకలు దిగుమతి చేసి ఆయిల్ ఫెడ్ సంస్థ నర్సరీ లో పెంచకుండా ప్రైవేటు యాజమాన్యాల నర్సరీ లో పెంచడం, వాటిని రైతులకు సరఫరా చేయడం ఆఫ్ టైప్ వచ్చి గెలలు రాక రైతులు ప్రభుత్వం కు, ఆయిల్ ఫెడ్ సంస్థ కు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని కోట్ల రూపాయలు నష్టం పై సమగ్ర విచారణ జరిపి దోషాలను తేల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు ప్రభుత్వం పరిశ్రమలు ఉంటే 13 ప్రాంతాల్లో ప్రైవేటు యాజమాన్యాల లోనే సంస్థలకు అనుమతులు ఇచ్చి 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పంప్ సాగు చేయించడం అంటే భవిష్యత్తులో వేలాది మంది రైతులు ప్రైవేట్ కంపెనీల దయాదక్షిణాలపై జీవించాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చిన రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా పామాల్ పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో ఆయిల్ ఫామ్స్ కావడానికి వాతావరణంతో పాటు ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ కూడా కారణమని విద్యుత్ ప్రైవేట్ పరం కాకుండా పామాయిల్ రైతులు జాగ్రత్త పడాలని సూచించారు. ఆయిల్ ఫామ్ రైతులతో పాటు సంస్థ రైతులను అంతర్జాతీయ సంస్థలు జాతి ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ విధానాలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని రైతులు చైతన్యవంతంగా తమకు జరుగుతున్న నష్టం పై సమిష్టిగా స్పందించాల్సిన అవసరం తరుణంలో మునిపన్నడు లేని విధంగా ముందుకు వచ్చిందని అన్నారు ఒక శాస్త్రీయమైన ప్రణాళిక అబద్ధంగా విస్తరించాల్సిన ప్రభుత్వం హడావుడిగా పెంపుదలకు ప్రయత్నం చేయటంతో దుష్ఫలితాలు వచ్చి రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారని దీనికి పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీదనే ఉందని అన్నారు. గతంలో గెలలు రాని మొక్కలు విషయంపైకేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన శాస్త్రవేత్తల బృందం నివేదికను బహిరంగపారచాలని డిమాండ్ చేశారు. కొకెర పాటి పుల్లయ్య,కారం శ్రీరాములు, రావు జోగి బాబు, చేలికాని వెంకట్రావు, దొడ్డ చక్రధర్ రెడ్డి వనపర్తి జిల్లా బుచ్చన్న నల్గొండ గురువారెడ్డి సూర్యాపేట సంగీత రెడ్డి, చింత నిప్పు చలపతిరావు, ధనమ్మ, పాషా, సత్యనారాయణ రెడ్డి, దొడ్డ లక్ష్మీనారాయణ కొప్పుల కృష్ణయ్య వారి పల్లి పూర్ణచంద్రరావు అమరనేని అప్పారావు యనమద్ది రామకృష్ణ, దొడ్డపనేని కృష్ణార్జున్, సంక్రాంతి పురుషోత్తం, కట్టా రాంబాబు , చావవేణు , యనమద్ది లెనిన్, సంక్రాంతి నర్సయ్య,దుగిని అజయ్ తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ పిలుపుమేరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

**శేరిలింగంపల్లి అక్టోబర్ 6 సమయం న్యూస్ .:** వోట్ చోరీని అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సంఘటితంగా పోరాడాలని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పోరాటం చేస్తామన్నారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు,ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనంగా దేశవ్యాప్తంగా "వోట్ చోరీ వ్యతిరేక కార్యక్రమం"ను కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తోందని,అందులో భాగంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని,ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, ప్రతి ఓటు పవిత్రమైనదని, ప్రజల హక్కులను హరించే ఓటు చోరీ వంటి చర్యలను అరికట్టాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి




నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలప డాలంటే ఓటు హక్కు కాపాడ బడాలని,ప్రతి పౌరుడు తన ఓటును స్వేచ్ఛగా వినియోగి ంచే హక్కు కలిగి ఉన్నాడని, ప్రజలలో అవగాహన కల్పించే ర్యాలీలు, చర్చావేదికలు. బహిరం గ సభల ద్వారా ఓటు హక్కు ప్రా ధాన్య తను ప్రజలకువివ రించల ని,ప్ర జల ఓటు విలువను మోసం చేసే ఏ చర్యకూ కాం గ్రెస్ పార్టీ వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పా ర్టీనాయకులు ,కార్యకర్తలు,, మహిళా నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి నాయకత్వంలో

# పర్వతగిరి మండల గడ్డపై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం తథ్యం

**వరంగల్ అక్టోబర్ 6. (సమయం న్యూస్) :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం ఈ రోజు పర్వతగిరి మండలం పర్వతగిరి వన్ టు కల్లెడ, వడ్లకొండ,సోమారం,చౌటపెల్లి, కొంకపాక, ద్లాత్ నగర్ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికలు ఎంపీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశం ఆయా గ్రామాల ఎంపీటీసీ ఇంచార్జిలతో నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ బరిలో ఉన్న ఆశావాహుల పేర్లు సేకరించడం జరిగింది ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బాకీ కార్డుల రూపంలో వినూత్న ప్రచారం చేసి, బోగస్ హామీలు ప్రజలు ఆశ పెట్టి ప్రజలతో ఓట్లు వెహించుకొని, అధికారంలోకి వచ్చాక హామీలు తుంగలో తొక్కి, ఇప్పుడు మళ్లీ ఏమి మొహం పెట్టుకొని ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను గత హామీలు ఏమయ్యాయి అని నిలదీయాలని తెలిపారు.. సర్వే ప్రకారమే అభ్యర్థులకు టికెట్టు కేటాయింపు ఉంటుందని,బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించే దిశగా అందరూ కృషి చేయాలని





తెలిపారు.. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు ..ఈ కార్యక్రమంలో , మాజీ AMC వైస్ చైర్మన్ జీతేందర్ రెడ్డి,AMC మాజీ డైరెక్టర్ యుగేందర్ రావు,జిల్లా రైతు బంధు మాజీ సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు,మాజీ మండల రైతు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మాడు గుల రాజు, మాజీ సర్పంచ్ లు, సంపెల్లి పరమేశ్వరరావు, గౌనె సంపత్,ఏర్పుల శ్రీనివాస్ , అమడగని రాజు యాదవ్, కొల్లూరి వెంకటేశ్వర్లు,రామ్ మోహన్ వర్కలా రమేష్,బోట్ల కిష్టయ్య, సుబ్బారావు, మండల ఎంపీటీసీ ఇంచార్జ్ లు గంధం బాలరాజు,మట్టపెల్లి చిన్నమాధవ్ రావు కరిమల మోహన్ రావు, ధర్నోజు దేవేందర్ చారి, బూర శ్యామ్,నాయకులు మట్టపెల్లి వంశీ,జెంగిలి బాబు,మెరుగు వెంకటేశ్వర్లు, బానోత్ భద్రునాయక్, మహిళా మండల అధ్యక్షురాలు బరిగేల విజయ, శనిగారపు శశిరేఖ,మండల నాయకులు జూలపల్లి దేవేందర్ రావు,సముద్రాల రాజయ్య, కొండ వెంకటేశ్వర్లు కాంటెమ్ ఏకాంతం, చీదురు తిరుపతి, జంగ వీరమల్లు, అర్షం కుమార్, సోషల్ మీడియా నాయకులు బోట్ల భాస్కర్,చిన్నపెల్లి అజయ్,తదితరులు ఉన్నారు..

# రైతుల అక్రమ అరెస్టుకు ఖండన

- ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలి
- సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 6 :** గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని సిపిఎం పార్టీ సిద్దిప జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గల్ మండలం సామల పల్లిలో భూములు కోల్పోతున్న రైతులను హెచ్ఎండిఏ కార్యాలయం వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడానికి ఖండించారు. రాష్ట్రంలో ధర్నాకు అనుమతి ఇచ్చి గ్రామాలలో రైతులు హైదరాబాద్ కు వెళ్లకుండా ఆడుకోవడం ఏంటని ప్రశ్నించారు గజ్వేల్ నియోజకవర్గం లోని పెద్దల కోసమే నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ నుండి 50 కి.మీ ఉండాల్సిన రీజినల్ రింగ్ రోడ్ 25 కిలో మీటర్లకు కుదించారని విమర్శించారు. పెద్దల కోసం పేద బక్క రైతులను రోడ్డున వేస్తున్నారని అన్నారు. రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేనిచో బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా నాలుగు రేట్లు ధర నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం రైతులను బెదిరించి భూములుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు నిర్వహించి డిమాండ్ చేశారు.న్యాయం వరకు రైతాంగం పైఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# మేము ప్రజలకు బాకీ ఉన్నమాట వాస్తవమే..

- విశ్వాసంతో మమ్మల్ని గెలిపించి,
- అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటాం..
- మిగులు రాష్ట్రాన్ని అప్పులు పాలు చెందించి మీరే కదా..
- మీ రాజకీయ లబ్ధికోసం ప్రజలను ఎన్నికల ముందు తప్పుదోవ పట్టిస్తున్నారు
- బి ఆర్ ఎస్ కా డోఖా కార్డ్ విడుదల చేసిన డీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్యేలు,ఎంపీ .



**వరంగల్ అక్టోబర్ 6. (సమయం న్యూస్) :** పదేళ్ల పరిపాలనలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థిక భారాన్ని మోపిన బి ఆర్ ఎస్ నేతలు బాకీ కార్డ్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు.సోమవారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య,వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు,వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీమతి కడియం కావ్య తో కలిసి పాల్గొన్నారు.

పదేళ్ల గత బి అర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను విస్మరించిన హామీలపై కా డోఖా కార్డ్ పేరుతో కార్డులను విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లలను పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ : ప్రజలిచ్చిన అధికారాన్ని పూర్తిగా స్వప్రయోజనాలకు వాడుకున్నారని,రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రజలు మర్చిపోలేదు ం దశాబ్దం పాటు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి, ఏవీ పూర్తి చేయకుండా మధ్యలో వదిలేసింది.కాంగ్రెస్ మాట మీద నమ్మకం ఉన్న పార్టీ. మేము ఇచ్చిన హామీలను దశల వారీగా, ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం.టీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఉన్న ఏకైక పని ం తప్పులను కప్పిపుచ్చుకోవడం, ప్రజల దృష్టి మళ్లించడం మాత్రమే.టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దగా ప్రచారం చేసింది.వేలాది కుటుంబాలు నేడు షీట్ ఇళ్లో, అద్దె ఇళ్లో ఉంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేయడానికి ఫండ్‌లు విడుదల చేసింది.

టీఆర్ఎస్ "రైతు బంధు, రైతు బీమా" అని గొప్పగా చెప్పుకున్నా, వాస్తవానికి రైతులకు రుణాలు మాఫీ కాలేదు.

పంట కొనుగోలు కేంద్రాల్లో బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంచారు.ఎరువుల కొరత, విత్తనాల కొరత – రైతు దైనందిన కష్టాలు టీఆర్ఎస్ పాలనలో పెరిగాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదటి బడ్జెట్‌లోనే రైతులకు పంటల బీమా పునరుద్ధరణ, సమయానుసారం ఎరువుల సరఫరా చర్యలు తీసుకుంది.మార్కెట్‌లో కనీస మద్దతు ధర హామీగా ఇచ్చి అమలు చేయడం మొదలుపెట్టింది.టీఆర్ఎస్ 2018లో ఇచ్చిన హామీ: "ప్రతి నిరుద్యోగ యువకుడికి ₹3,016 భృతి."పదేళ్లపాటు అధికారంలో ఉన్నా, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.పరీక్షల వాయిదాలు, పేపర్ లీక్‌లు, అవినీతి యువత భవిష్యత్తుతో చెలగాటమాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రిక్రూట్‌మెంట్ ప్రక్రియలను వేగవంతం చేసింది.టీఆర్ఎస్ పాలనలో పాఠశాలలు మూతపడ్డాయి, హాస్టళ్లు మూసివేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కోట్లలో పెండింగ్‌లో ఉన్నాయి.డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు కొత్తగా ఎక్కడా ప్రారంభం కాలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి మళ్లీ జీవం పోస్తోంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు క్లియర్ చేయడం మొదలుపెట్టింది.ప్రభుత్వ కళాశాలలకు ఫ్యాకల్టీ నియామకాలు జరుగుతున్నాయి.టీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్‌కు స్మార్ట్ సిటీ హామీ ఇచ్చినా, దాని అమలు వద్ద ఆగిపోయింది.మీరు చేస్తున్న బాకీ ప్రచారంలో మేము ప్రజలకు బాకీ ఉన్నమాట నిజమే అని ఓటు వేసి గెలిపించిన ప్రజలకు బాకీ ఉండటంలో తప్పు లేదని దుయ్యబట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బి ఆర్ ఎస్ బాగోతాలను ప్రజలకు చేరువ అయ్యేలా కా దోఖా "ను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

# వాగులో గల్లంతైన మృతదేహాన్ని ఒడ్డుకు తెచ్చిన ఎస్సై



**యాలాల మండలం, అక్టోబర్,06(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవసర్గం యాలాల మండలం విశ్వనాథ్ పూర్ కాకరవేణి నదిలో ఆదివారం ఓ యువకుడు గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న యాలాల పోలీసులు గల్లంతైన యువకుడి మృతదేహం కోసం గాలింపు చేపట్టగా సోమవారం తెల్లవారుజామున నదిలో గుర్తించారు. నీటిలో తెలియాడుతున్న మృతదేహాన్ని యాలాల ఎస్సై విట్ఠల్ రెడ్డి నదిలో కి వెళ్లి మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చారు.

# 8 తేదీ లోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు చేయండి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, అక్టోబర్ 6 : ( సమయం న్యూస్ ) :** ఈ నెల 8 తేదీ లోపు స్థానిక సంస్థల (ఎంపీటీసీ, జెడ్పిటిసి ) బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డర్ ఇచ్చిన 4 రోజుల లోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేయాలని, బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన సింబల్ బ్లాక్స్, పింక్, వైట్ పేపర్ మొదలైనవి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల వారు జెడ్పి సీఈఓ వద్ద 5000 రూపాయల డిడి చెల్లించి టెండర్ ఫారం తీసుకోవాలని, ఆసక్తి గలవారు 50 వేల రూపాయల డిడితో కలిపి టెండర్ ఫారం అక్టోబర్ 8 లోపు సమర్పించాలని, అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో టెండర్ ఓపెన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హిందూ సంఘటనయే దేశానికి రక్షణ ఆర్.ఎస్.ఎస్

- జిల్లా సామాజిక సామరసత ప్రముఖు
- ఆముద వెంకటేశం



**వెల్దుర్తి అక్టోబర్ 06,( సమయం న్యూస్):** హిందూ సంఘటన ద్వారానే దేశం రక్షించబ డుతుందని,హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందనిహాఆర్ఎస్ఎస్హా ముఖ్య వక్త ఆముద వెంకటేశం పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా వెల్దుర్తి మండల, కేంద్రం లో పట్టణ శాఖ ఆద్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్, నుండి ప్రధాన విధుల గుండా, బస్టాండ్ వరకు స్వయంసేవకులు సోమవారం పద సంచలన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆముద వెంకటేశం మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశ వ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం అని ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనంహ్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని ఆర్ ఎస్ ఎస్ ఈ దేశ పరిరక్షణకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం లో అరికల వెంకటేశం, టైలర్ పోచయ్య, ఆర్ఎస్ఎస్ విభాగ్ శివకృష్ణ, కుస్తీ బాలకిషన్, అంగడిపేట్ శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల ఖర్చు పరిమితులు

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో అధికారుల సమీక్ష.



**భద్రాద్రి కొత్త గూడెం 6 : ( సమయం న్యూస్ ) :** జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఖర్చు చేయగల వ్యయ పరిమితులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి , డీపిఒ రాంబాబు సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చు పరిమితులు , వ్యయ పర్యవేక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.మావేశంలో సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ, అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం జెడ్పిటిసి అభ్యర్థులు రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థులు రూ.1.50 లక్షలు వరకు, సర్పంచ్ అభ్యర్థులు గ్రామపంచాయతీ జనాభా ఆధారంగా రూ.2.50 లక్షలు లేదా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయవచ్చని తెలిపారు.2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.50,000ల వ్యయ పరిమితి, 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.30,000ల వ్యయ పరిమితి ఉంటుందని వివరించారు.డీపిఒ రాంబాబు మాట్లాడుతూ, అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ప్రచార ఖర్చులు కూడా ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖాతాలో చేర్చబడతాయని తెలిపారు. ప్రచారంలో వాహనాలు, మైక్ సెట్లు, పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్లు మొదలైన వాటి ఖర్చులు కూడా లెక్కలో చూపించాలని సూచించారు.ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అనంతరం 45 రోజుల్లోపు తమ తుది ఖర్చు నివేదికలను సంబంధిత నియామక అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఖర్చు పర్యవేక్షణ కమిటీలు, వీడియో సర్వైలెన్స్ టీములు కఠినంగా పర్యవేక్షణ జరపనున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం) సత్యనారాయణ మరియు సిపిఐ ( ఎం సి ) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

07-10-25 Samayam_Layout 1 10/7/2025 4:59 AM Page 8



## అనాజిపూర్లో సాంస్కృతిక బృందం అవగాహన కార్యక్రమం



**రాయపోల్, అక్టోబర్ 6:** సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు సోమవారం రాయపోల్ మండలం, అనాజీపూర్ గ్రామంలో సాంస్కృతిక సారథి కళాకారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఓటు హక్కు వినియోగం, పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ నియంత్రణ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు, ప్లాస్టిక్ నిషేధం, అలాగే హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వంటి అంశాలపై మాట, పాటల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు టీం లీడర్ ఆస రామారావు,బిట్ల ఎల్లయ్య,కమ్మరి నర్సయ్య,తుమ్మల ఎల్లయ్య,సందుర్ల శేఖర్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రింగ్ రోడ్డు పనులను పరిశీలించిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 6 :** గజ్వేల్ లో జరుగుతున్న రింగ్ రోడ్డు పనులను పరిశీలించిన బిజెపి గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ రోడ్డు పనులను పరిశీలించి సరియైన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని వారికి వివరించారు రింగ్ రోడ్డు త్వరగా పూర్తిచేసి గజ్వేల్ ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలనీ గజ్వేల్ లో కి వచ్చే భారీ వాహనాలు రింగ్ రోడ్డు నుంచి వెళ్తే పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని వారు తెలిపారు ఒక నెల రోజుల్లో రోడ్డు అభివృద్ధి పనులు మొత్తం చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

## సిద్దిపేట జిల్లా బిజెపి ఎన్నికల ఇంచార్జ్ ఎన్ వి ఎస్ ప్రభాకర్ ను సన్మానించిన టెలికాం బోర్డ్ సభ్యుడు కమ్మరి శ్రీను



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 6 :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం కేంద్రంలో గజ్వేల్ నియోజకవర్గం మండలాల అధ్యక్షులు, మండల ప్రబారీలు, మండల కన్వీనర్లు, సీనియర్ నాయకుల సమావేశానికి బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిద్దిపేట జిల్లా ఎన్నికల ఇన్చార్జ్, మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు నాయిని సందీప్ మదుగురి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్, అక్టోబర్ 06 ( సమయం న్యూస్).** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన వర్ని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష జరిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఒకింత జాప్యం జరుగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రెండు నెలలుగా దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# కాంగ్రెస్. టిఆర్ఎస్. మాటల యుద్ధమేనా..బిజెపి సంగతేంటి

- సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికలలో.... కాంగ్రెస్ సత్తా చూపిస్తారా....
- 6 పథకాలకు బదులుగా... 420 పథకాలని దుష్ప్రచారాలు కేటీఆర్ వి కావా...?
- సీఎం రేవంత్ సార్ మూడవ కన్ను తెరవండి....
- గ్రామ గ్రామానికి ఎమ్మెల్యే ఎంపీలను పంపండి ప్రచారానికి
- కాంగ్రెస్ కార్యకర్తల విజ్ఞప్తి.






**శేరిలింగంపల్లి అక్టోబర్ 6 సమయం న్యూస్ :** ప్రస్తుతం రాబోయే సర్పంచ్. ఎంపీటీసీ. జెడ్పిటిసి.ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సంఘటితమవుతుంటే కాళ్లలో కట్టే పెట్టినట్లుగా మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు పథకాలకు బదులుగా 420 పథకాలు అని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని గ్రామీణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అసలు 420 పథకాలు అంటే ఎన్ని పథకాలు అవి వివరంగా కేటీఆర్ చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు...? ఆమె ఇచ్చింది ఆరు పథకాలు అందులో నాలుగు నెరవేరాయి. ఇంకా రెండు ఆరు నెలల్లో నెరవేరుతాయని ప్రజల ప్రగాఢ నమ్మకం. 420 పథకాలు ఎక్కడి నుంచి తెచ్చిండు. ముఖ్యమంత్రి అని అసత్యపు ప్రచారాలకు దిగిన కేటీఆర్ కు తగిన బుద్ధి చెప్పి వాళ్లు చేసిన అవినీతిని బట్టబయలు చేసి ఎక్కడికి పంపాలో అక్కడికి అడ్రస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నిస్తున్నారు..! 24 గంటలు ముఖ్యమంత్రి పైన విమర్శలు తప్ప ఒక్క పని చేయని కేటీఆర్.కేటీఆర్ తండ్రి డబుల్ మీనింగ్ మాటలు మాట్లాడుతున్నారని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. కేటీఆర్ ను చూసి వాళ్ల కార్యకర్తలు ఆరోపించడం తగిన పనియేనా...? ఇలాంటి ఆరోపణలు గ్రామీణ ప్రాంతాలలో చేస్తే వేప చెట్లకు కట్టేసి కొడతారని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, ఎన్నికలలో ఎలా ప్రచారం చేసుకోవాలి దాని వ్యూహం గురించి ఆలోచించాల్సింది పోయి ఒకరి పైన ఒకరు ఆరోపణలు చేయడం బాగుంటుందా...! గ్రామీణ ప్రాంతాలలో వరకు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకోకుండా పనిచేసుకొని బతికే రైతులకు బందుల పేరిట తప్పుడు ప్రచారాలు చేసి కనీసం వ్యవసాయాలు కూడా చేసుకోలేని దుస్థితిలో తయారు చేశాడని ప్రజల ఆరోపిస్తున్నారు, రైతుబంధు పేరిట ఓట్ల కోసం ఓటు బ్యాంకుగా మార్చుకోవడానికి ఇలాంటి పన్నాగాలు చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ పథకాలు లేనప్పుడు రైతులు తమ సొంత పంటలు పండించి షావుకారుల దగ్గర యూరియా. లాంటి వాటిని తీసుకువచ్చి నమ్మకంగా జీవనం గడిపేవారు, అవగాహన లేని టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి అడ్డమైన పథకాలు తెచ్చి తెలంగాణ 33 జిల్లాల ప్రజల నెత్తి మీద అప్పుల కుచ్చుటోపి పెట్టిందని వాటిని తీర్చడానికి ప్రభుత్వానికి సమయం పడుతుందని ప్రజలు స్పష్టంగా అంటున్నారు, ఇందులో భాగంగా కేటీఆర్ వేదికలపై ఎక్కి 420 హామీలు అని విమర్శించడం ఈయనకు తగునా అని ప్రశ్నిస్తున్నారు, రాబోయే జెడ్పిటిసి సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలతో పాటు శంషాబాద్. శంకర్ పల్లి. చేవెళ్ల. వికారాబాద్ పరిగి. నవాబుపేట. మహబూబ్నగర్. అచ్చంపేట. జడ్చర్ల. షాద్నగర్. కొందుర్గ మండలం. నవాబుపేట మండలం. రాజాపూర్ మండలం. బాలానగర్ మండలం. ఆమ్లెట్ గ్రామాలలో కూడా చేతి గుర్తుకే ఓటు వేస్తామని రైతులు స్పష్టంగా చెబుతున్నారు. ఆడ రాక పాత గజ్జలు అన్నట్టుగా బీజేపీ వ్యవహరిస్తుందని. అసలు గ్రామీణ ప్రాంతాలలో కమలం గుర్తు మాట అనే ఇంతవరకు రైతులు ప్రజలు మరిచిపోయారని స్పష్టంగా తెలుస్తుంది. కేవలం పోటీ పడింది మాత్రం. ఆరోపణల పార్టీ అయినా టిఆర్ఎస్. నేషనల్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మధ్యలోనే ఉందని స్పష్టంగా ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని పట్టణ గ్రామీణ స్థాయిలో అర్హులైన లబ్ధిదారులు ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే మంజూరు చేయాలని లబ్ధిదారులు వాపోతున్నారు. ఎక్కడ చూసినా ఎంతమంది మంచి రేవంత్ రెడ్డి ఇలా మారిపోయాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయ్యా ముఖ్యమంత్రి సారు కొల్లూరు తెల్లాపూర్. అమీన్పూర్. గుల్మోహర్ పార్క్. పరిసర ప్రాంతాలలో అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే ఇండ్లు మంజూరు చేసి కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా గుర్తింపు తీసుకువచ్చి అఖండ మెజార్టీతో గెలుపొందాలని ప్రజలు కోరుతున్నారు

## అన్ని ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ అక్టోబర్06( సమయం న్యూస్). :** జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డు, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు. ఇక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలి

అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. రెండవ తరగతి విద్యార్థుల కోసం అవసరమైన ఫర్నిచర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పాఠశాలలోని రీడింగ్ రూమ్ ఆకట్టుకుంటుందని, మరిన్ని పాఠశాలల్లో ఇదే మాదిరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.

## ప్రధాన ఆస్పత్రిలో న్యాయ సహాయ కేంద్రం




**కరీంనగర్ అక్టోబర్06( సమయం న్యూస్). :** జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ప్రవేశపెట్టిన మాదకద్రవ్యాల అవగాహన మరియు వెల్నెస్ నావిగేషన్ పథకంలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ కే వెంకటేష్ గారు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో న్యాయ సహాయ కేంద్రం ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ గారు మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ మాదకద్రవ్యాల బాధితులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి న్యాయసహాయమైన అందించడానికి ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలియజేశారు ఇట్టి న్యాయ సహాయ కేంద్రంలో ఎటువంటి న్యాయ సలహా అయినా లేదా న్యాయ సహాయమైనా అందించడానికి ఒక న్యాయవాదిని మరియు ఒక పారా లీగల్ వాలంటీర్ ను నియమించినట్టు తెలియజేశారు, మద్యానికి మరియు మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు అని, మద్యానికి బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని ఆసుపత్రికి వచ్చిన రోగులకు తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో వెంకటేష్ గారితో పాటు హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి వీరారెడ్డి, లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్, మానసిక రోగుల విభాగ అధిపతి అజయ్ కుమార్ మరియు ఇతర వైద్యులు పాల్గొన్నారు

07-10-25 Samayam_Layout 1 10/7/2025 4:59 AM Page 9



# జెడ్పిటిసి,ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల ఖర్చు పరిమితులు

**-గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో అధికారుల సమీక్ష.**

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్06( సమయం న్యూస్).:** జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు ఖర్చు చేయగల వ్యయ పరిమితులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి మరియు డీపిఒ రాంబాబు సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చు పరిమితులు మరియు వ్యయ పర్యవేక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో మాట్లాడిన సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ, అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన ప్రకారం జెడ్పిటిసి అభ్యర్థులు రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థులు రూ.1.50 లక్షలు వరకు, సర్పంచ్ అభ్యర్థులు




గ్రామపంచాయతీ జనాభా ఆధారంగా రూ.2.50 లక్షలు లేదా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయవచ్చని తెలిపారు.2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.50,000ల వ్యయ పరిమితి, 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.30,000ల వ్యయ పరిమితి ఉంటుందని వివరించారు.డీపిఒ రాంబాబు మాట్లాడుతూ, అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ప్రచార ఖర్చులు కూడా ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖాతాలో చేర్చబడతాయని తెలిపారు. ప్రచారంలో వాహనాలు, మైక్ సెట్లు, పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్లు మొదలైన వాటి ఖర్చులు కూడా లెక్కలో చూపించాలని సూచించారు.ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అనంతరం 45 రోజుల్లోపు తమ తుది ఖర్చు నివేదికలను సంబంధిత నియామక అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఖర్చు పర్యవేక్షణ కమిటీలు, వీడియో సర్వైలెన్స్ టీములు కఠినంగా పర్యవేక్షణ జరపనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం) సత్యనారాయణ మరియు సిపిఐ ( ఎం సి ) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్
- జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ
- మాస్టర్ ట్రైనర్ లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ,
- ఎన్నికల నిర్వహణపై సమగ్ర అవగాహన




**సంగారెడ్డి అక్టోబర్06( సమయం న్యూస్). :** ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జిల్లాలోని సబ్ కలెక్టర్ , ఆర్డీవోలు, జడ్పీ టీసీ ఆర్ ఓలు , ఎంపిటిసి ఆర్ ఓ లు , క్లస్టర్ అధికారులు ,డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు ,తాసిల్దార్ లు, ఎంపీఓల కు ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడారు ఎన్నికల విధుల పట్ల పరిపూ ర్ణ అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సమర్థవంతంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా, పూర్తి పారదర్శకంగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ జిల్లాలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు రెండో విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో, జడ్పిటిసి సభ్యుల నామినేషన్ల స్వీకరణ జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నుండి అభ్యర్థుల తుది జాబితా ప్రకటన వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నదన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఎన్నికల నిబంధనల మేరకు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరణ స్క్రూటీని,విత్ డ్రా, గుర్తుల కేటాయింపు ప్రక్రియ తో పాటు ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, సమయ పాలనను పక్కాగా పాటించాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి సహా ముగ్గురిని మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికలలో పోటీలో నిలబడే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఖాతా ఎన్నికల నామినేషన్ల సమయంలో ఇవ్వాలని ఎన్నికల ఖర్చులు మొత్తం ఈ ఖాతా నుండే నిర్వహించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీల్లో ఉండే అభ్యర్థులపై వచ్చే పెయిడ్ ఆర్టికల్ వార్తలను ఎన్నికల సిబ్బంది సేకరించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలపై అధికారులు అవగాహన కల్పించాలని నిబంధనల ప్రకారం అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులకు నోడల్ అధికారులకు మండల స్థాయి అధికారులకు కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను తెలుగు అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్లను నిబంధనలకు అనుగుణంగా సరైన పద్ధతిలో సమర్పించేలా అభ్యర్థులకు సహకారం అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్.ఓ, ఏ.ఆర్.ఓల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా జెడ్పీ సీ.ఈ.ఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ చేయడానికి ముందే మాక్ నామినేషన్ ప్రక్రియను నిర్వహించుకోవాలని, దీనివల్ల ఎన్నికల నిర్వహణలో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త పడవచ్చని హితవు పలికారు.నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంకోచించకుండా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఏ దశలోనూ సొంత నిర్ణయాలు తీసుకోకుండా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలని ,ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.

### ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి : పరితోష్ పంకజ్, జిల్లా ఎస్పీ

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుతో పాటు బ్యాలెట్ బాక్సులు పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాల వరకు తరలింపు ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములకు తరలింపు స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత ఏర్పాట్లు కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు రూట్ల వారీగా సిబ్బంది ని నియమించి ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , డి పి ఓ సాయి బాబా , ఆర్ ఓ లు , ఎంపీడీవోలు ,తాసిల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు ,

# 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

**సంగారెడ్డి అక్టోబర్ 06( సమయం న్యూస్). :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, సంగారెడ్డి జిల్లా జడ్పీ కార్యాలయ భవన సముదాయంలో ప్రత్యేక సహాయక కేంద్రం (హెల్ప్ లైన్) ఏర్పాటు చేయబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ఎజిల్లా ప్రజా పరిషత్ (జెడ్ పీ టీ సీ), మండల ప్రజా పరిషత్ (ఎం పీ టీ సీ), ఎన్నికల నేపథ్యంలో నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ మరియు ఇతర ఎన్నికల సంబంధిత విషయాలపై సమాచారం, ఫిర్యాదులు, దరఖాస్తుల స్వీకరణ కొరకు ఈ కేంద్రం ఏర్పాటు చేయబడిందని తెలిపారు.హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ద్వారా 24%ఇ%7 సహాయక సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రస్తుతం అమలులో ఉందని, ఉల్లంఘనకు సంబంధించిన వివరాలు పై నంబర్ ద్వారా తెలియజేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ప్రజలు ఎన్నికల నిర్వహణ, ఫిర్యాదులు, సమాచారానికి సంబంధించి, సహాయక కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# మరో నాలుగు రోజులు వర్షాలే.. ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**హైదరాబాద్ అక్టోబర్ 06( సమయం న్యూస్)**తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇవాళ భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.రేపు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది.బుధవారం నాడు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. గురువారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. శుక్రవారం నాడు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది..

# మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను తరలించొద్దు

- సిపిఐ నియోజకవర్గ నాయకుడు గంటి సురేష్ కుమార్




**కొడంగల్, మున్సిపా లిటీ (మం)అక్టోబర్, 06(సమయం న్యూస్) :** మెడికల్ కళాశాల,ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ను లగచర్ల, హక్కింపేట్ కు తరలించడం సరైనది కాదని ప్రభుత్వం వెంటనే తరలింపు నిర్ణయం ను వెనక్కి తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ నాయకుడు గంటి సురేష్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కోడంగల్ మండలంలోని అప్పాయి పల్లి లో మెడికల్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే భూ సేకరణ చేయడంతో పాటు దానికి అనుగుణంగా 50 పడకల ఆసుపత్రిని 220 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేశారన్నారు. అందుకు తగ్గట్లుగానే ఆస్పత్రి నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. పాత కోడంగల్ లోని ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నామని శంకుస్థాపన చేసి సంవత్సరం గడుస్తున్నా నత్త నడకన పనులు ప్రారంభించి ఇప్పుడు ఎందుకు తరలిస్తున్నారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కొడంగల్ మండలంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. మంజూరైన మెడికల్ కళాశాలను, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ల తరలింపు జరగకుండా ఇక్కడే ఉండేటట్లు చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి తరలిస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# బీసీ రిజర్వేషన్ల 42 శాతం అమలు చేయాలని రాష్ట్ర హైకోర్టులో ఈరోజు ఇంప్లీడ్ పిటిషన్

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ అక్టోబర్06( సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్ 9 ని వ్యతిరేకంగా రాష్ట్ర హైకోర్టులో రెడ్డి జాగృతి వేసిన పిటిషన్ లో ఇంప్లిఎడ్ అయినా జాజుల శ్రీనివాస్ గౌడ్ ఎల్లుండి 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో జరగనున్న విచారణలో శ్రీనివాస్ గౌడ్ తరఫున వాదనలు వినిపించనున్న మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్, హైకోర్టు సీనియర్ న్యాయవాది కేజీ కృష్ణమూర్తి

# 68 వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్ లో పాల్గొనటానికి వెళ్ళిన తెలంగాణ శాసన సభ స్పీకర్ మండలి చైర్మెన్

**హైదరాబాద్ అక్టోబర్06( సమయం న్యూస్). :** నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశ రాజధాని బ్రిడ్జిటౌన్ లో జరిగే 68 వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్‌కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి ఈరోజు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనపరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు వారి సతీమణి అరుంధతి, డిప్యూటీ చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు వారి సతీమణి అనిత మరియు లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు.అక్టోబర్ 11వ తేదీ వరకు జరిగే కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అనంతరం స్టడీ టూర్లో భాగంగా యునైటెడ్ కింగ్ డమ్, ఫ్రాన్స్, ఇటలి దేశాలలో పర్యటించనున్న తెలంగాణ శాసనమండలి బృందం.

# ఏం చేస్కుంటారో చేసుకోండి

- బరాబర్ కబ్జా చేస్తా.. ఫెన్సింగ్ వేసుకుంటా

**హైదరాబాద్ అక్టోబర్06( సమయం న్యూస్). :** హైడ్రాకు ఛాలెంజ్ విసురుతూ కబ్జాకు గురైందని ఆరోపిస్తున్న 11 ఎకరాల భూమికి బాజాప్తా ఫెన్సింగ్ వేసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీగాజుల రామారం సర్వే నంబర్ 307 లోని 11 ఎకరాల భూమికి ఫెన్సింగ్, బ్లూ షీట్స్ వేసుకుంటున్న అరికెపూడి గాంధీవీకెండ్ చూసుకొని పేదల ఇండ్ల మీదకు వెళ్లే హైడ్రా ఈ విషయంలో తమకేమీ పట్టనట్లు చూస్తుంది...

07-10-25 Samayam_Layout 1 10/7/2025 4:59 AM Page 10



# బీహార్ పీఠం కోసం ఉత్కంఠ పోరు..

- ముగ్గురు ప్రముఖులకు అసలు సిసలు పరీక్ష
- బీహార్ అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి
- నితీశ్, తేజస్వి, ప్రశాంత్ కిశోర్‌లకు అగ్నిపరీక్ష
- మరోసారి సీఎంగా నితీశ్ రికార్డు సృష్టిస్తారా?
- ఒంటరి పోరాటం చేస్తున్న ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్
- తొలిసారి ఎన్నికల బరిలో ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ

**డిల్లీ అక్టోబర్06( సమయం న్యూస్). :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం ముంచుకొస్తున్న వేళ, ఆ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికలు ముగ్గురు కీలక నేతల రాజకీయ భవిష్యత్తుకు అసలైన అగ్నిపరీక్షగా నిలవనున్నాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, రాజకీయ వ్యూహకర్త నుంచి నాయకుడిగా మారిన ప్రశాంత్ కిశోర్.. ఈ ముగ్గురి భవితవ్యాన్ని ఈ ఎన్నికల ఫలితాలు నిర్దేశించనున్నాయి. వీరి గెలుపోటములు బీహార్ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయి.

**నితీశ్ కుమార్: నిలుస్తారా.. నిష్క్రమిస్తారా?**

దాదాపు రెండు దశాబ్దాలుగా బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న 74 ఏళ్ల నితీశ్ కుమార్‌కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం. ఒకప్పుడు 'సుశాసన్ బాబు'గా సుపరిపాలనకు పేరుగాంచిన ఆయన, ఇటీవలి కాలంలో పాలన కంటే రాజకీయంగా పొత్తులు మార్చడం వల్లే ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. దీనికి తోడు ఆయన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో వస్తున్న వీడియోలు కొత్త సందేహాలను రేకెత్తిస్తున్నాయి. జేడీయూ-బీజేపీ కూటమికి ఆయనే సారథ్యం వహిస్తున్నప్పటికీ, మళ్లీ ఆయనే సీఎం అభ్యర్థిగా ఉంటారా అనే చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో గెలిచి రికార్డు స్థాయిలో పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారా? లేక ఆయన రాజకీయ శకం ముగిసిపోతుందా? అనేది తేలాల్సి ఉంది.

**తేజస్వి యాదవ్: యువనేత పోరాటం ఫలించేనా?**

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు, 35 ఏళ్ల తేజస్వి యాదవ్ ఈ ఎన్నికల్లో గట్టి సవాలును ఎదుర్కొంటున్నారు. తండ్రి అనారోగ్యంతో ఉండటంతో పార్టీ బాధ్యతలను పూర్తిగా తన భుజాలపై వేసుకున్నారు. 2020 ఎన్నికల్లో 75 సీట్లతో ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా అవతరించినా, కాంగ్రెస్ వైఫల్యం కారణంగా అధికారానికి దూరమైంది. గతేడాది లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి ఎలాగైనా గెలవాలని పట్టుదలగా ఉన్నారు. రాహుల్ గాంధీ యాత్రతో పాటు సొంతంగా 'బీహార్ అధికార్ యాత్ర' చేపట్టి ప్రజల్లోకి వెళ్లారు. బీజేపీ-జేడీయూ కూటమి బలమైన ఎన్నికల యంత్రాంగాన్ని ఎదుర్కొని ఆయన ఎంతవరకు విజయం సాధిస్తారో చూడాలి.

**ప్రశాంత్ కిశోర్: వ్యూహకర్తగా సక్సెస్.. నేతగా నెగ్గుతారా?**

ఎన్నికల వ్యూహకర్తగా ఎందరో నేతలను గెలిపించిన ప్రశాంత్ కిశోర్, ఇప్పుడు తానే స్వయంగా రాజకీయ బరిలోకి దిగుతున్నారు. గతేడాది ఆయన స్థాపించిన 'జన్ సురాజ్' పార్టీ ఈ ఎన్నికలతో అరంగేట్రం చేయనుంది. 2022లో రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘ యాత్ర చేసిన పీకే, తనకు ప్రజల్లో గణనీయమైన మద్దతు ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రధాన పార్టీల నేతలు ఆయనను తేలిగ్గా తీసిపారేస్తున్నారు. సోషల్ మీడియాలో భారీ ప్రచారంతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నప్పటికీ, ఈ ప్రచారం ఓట్ల రూపంలోకి మారుతుందా? లేదా? అన్నది ఫలితాల తర్వాతే తెలుస్తుంది.

# బీసీల నోటికాడబుక్క లాక్కుంటున్నారు

- తీర్పులు రాకముందే కుట్రలు చేస్తున్నారు
- బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకుంటున్న ఆధిపత్య కులాలు
- తరతరాలుగా బీసీల ఎదుగుదలను బీసీల
- రిజర్వేషన్లు సహించని ఆధిపత్య
- కులాలు బీసీల నోటికాడ బుక్కలు లాక్కుంటున్నారని బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు
- బి.బాలరాజు గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆవేదన వ్యక్తం చేశారు .

**హైదరాబాద్ అక్టోబర్06( సమయం న్యూస్) :** సోమవారం నాడు బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించ వద్దంటూ గోరేటి వెంకటేష్, వి.మాధవరెడ్డి హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ నంబర్ 30218/2025 పై టి టి.చిరంజీవులు, బాలరాజు గౌడ్ గారు ఇంప్లైడ్ అయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేసింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు రిజర్వేషన్లను అందకుండా అగ్రకులాలు అనేక రకాలుగా కుట్రలు కుతంత్రాలు చేసే అడ్డుకుంటున్నాయని టీ చిరంజీవులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో బీసీలకు ప్రభుత్వము 42% రిజర్వేషన్లు కల్పించడానికి ఓర్వలేక కోర్టులను ఆశ్రయించి అడ్డుకోవాలని చూస్తున్నారని ఆక్రోశం వ్యక్తం చేశారు .

హైకోర్టులో రిట్ పిటిషన్ పై సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ ద్వారా టీ.చిరంజీవులు, బి బాలరాజు గౌడ్ తరఫున ఇంప్లైడ్ అయ్యినట్లు వారు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లను కూడా అడ్డుకునేందుకు అగ్ర కులాలు కుట్రలు చేశాయని అన్నారు. 2011 సంవత్సరంలో రిట్ పిటిషన్ నెంబర్ 16560/ 2011 ద్వారా టి వెంకట్ రమణారెడ్డి, రిట్ పిటిషన్ నెంబర్ 16473 /2011 ద్వారా ఎం.వెంకటరెడ్డి 31964/20 11 ద్వారా జి.చంద్రశేఖర్ రెడ్డి 34% బీసీ రిజర్వేషన్లను హైకోర్టులో కేసులు వేసి వేసి కొట్టేయించారని తెలిపారు.

దీనిపై అప్పటి ప్రముఖ బీసీ ఉద్యమ నేత పి.వినయ్ కుమార్ సుప్రీంకోర్టు కెళ్ళి 34 శాతం రిజర్వేషన్లు తెచ్చాడని గుర్తు చేశారు. 2018వ సంవత్సరంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకువచ్చిన 396 జీవోను తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపు సత్యనారాయణ రెడ్డి. రిట్ పిటిషన్ 21725/ 2018 వి స్వప్న రెడ్డి పిటిషన్ నెంబర్ 21902 /2018 ద్వారా 34 శాతం రిజర్వేషన్లు కొట్టేయించి తగ్గించారని ప్రకటన లో వివరించారు.గతంలో హైకోర్టుల ద్వారా జీవోలు కొట్టేయించిన అగ్రకులాలు ప్రస్తుతం హైకోర్టులలో కేసు లు విచారణకు రాకముందే,

జడ్జిమెంట్లు రాకముందే ఓర్వలేని తనంతో వంగ గోపాల్ రెడ్డి సుప్రీంకోర్టును ఎ దుర్బుద్ధితో ఈ కుట్రలకు తెరతీసారని అన్నారు. ప్రస్తుతం బీసీలు ఎంతో కొంత చైతన్యవంతమయ్యారని ఇప్పుడు కోర్టులలో తిప్పికొడతామని భవిష్యత్తులో ఓట్ల ద్వారా కూడా తగిన గుణపాఠం అగ్రకులాలకు చెప్తామని వారు హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నవంబర్ 11న

### ఎన్నికల షెడ్యూల్ విడుదల - సీఈవో సుధర్షన్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 6:( సమయం న్యూస్)** భారత ఎన్నికల కమిషన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికను నవంబర్ 11, 2025న నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

ఇటీవల మరణించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఖాళీ చేసిన స్థానాన్ని భర్తీ చేయడానికి ఈ ఉప ఎన్నిక జరగనుంది.ఉప ఎన్నికను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షికంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్షన్ రెడ్డి తెలిపారు.ఉప ఎన్నికకు సంబంధించిన గజెట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న వెలువడుతుంది. నామినేషన్ల దాఖలు చివరి తేదీ అక్టోబర్ 21, పరిశీలన అక్టోబర్ 22, వెనక్కి తీసుకునే గడువు అక్టోబర్ 24గా నిర్ణయించారు. ఓటింగ్ నవంబర్ 11న, లెక్కింపు నవంబర్ 14న జరుగుతుంది. మొత్తం ఎన్నికా ప్రక్రియ నవంబర్ 16, 2025 నాటికి పూర్తవుతుందని తెలిపారు.ఉప ఎన్నికలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఇలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు మరియు వీవీ ప్యాట్ యంత్రాలను వినియోగించనున్నారు. అవసరమైన యంత్రాలు ఇప్పటికే పరీక్షించి సిద్ధం చేశామని, పోలింగ్ సాఫీగా జరగేందుకు అన్ని సాంకేతిక, భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు.ఓటర్లు తమ లిఓటరు గుర్తింపు కార్డులితో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, ప్యాన్ కార్డు, పెన్షన్ పత్రం వంటి గుర్తింపు పత్రాలతో ఓటు వేయవచ్చని ఎన్నికల అధికారులు తెలిపారు.హైదరాబాద్ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చింది. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు తమకు ఉన్న క్రిమినల్ నేపథ్య వివరాలను పత్రికలు, టీవీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రకటించడం తప్పనిసరి అని కమిషన్ స్పష్టం చేసింది."జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉంది," అని సీఈవో సి. సుధర్షన్ రెడ్డి అన్నారు. ఆయన ఓటర్లను తమ పేర్లు ఓటరు జాబితాలో ధృవీకరించుకుని, ఎన్నికల్లో సక్రియంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## వరద నష్టం అంచనాకు కేంద్ర బృందం మెదక్ జిల్లాలో పర్యటనఖరారు.

**ఈనెల 8వ తారీకు మెదక్ జిల్లాలో పలు మండలాల్లో పర్యటన**

**వరద నష్టం అంచనాలను కేంద్ర బృందం సభ్యులకు సుదీర్ఘంగా వివరించనున్న జిల్లా పాలన యంత్రాంగం**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ అక్టోబర్06( సమయం న్యూస్).

వరద నష్టంపై కేంద్ర బృందం పర్యటన రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ,ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు . వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టం అంచనా వేయనుందన్నారు.మెదక్ మండలం, నిజాంపేట మండలం , రామాయంపేట మండలం,హవేలీ ఘనపూర్ మండలం ,పాపన్నపేట మండలలలో పర్యటన కొనసాగుతుందన్నారు. ఈ బృందంలో ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ, రోడ్లు, రహదారుల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విభాగాలకు చెందిన అధికారులు ఉన్నారాని, కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో నేరుగా మాట్లాడనుందన్నారు.

## అటవీ అధికారుల పై దాడులు చేసిన వ్యక్తి పై పి డి యాక్ట్ కు చర్యలు.

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**



**ఆదిలాబాద్ అక్టోబర్ 06( సమయం న్యూస్) :** అటవీ అధికారుల పై పోలీస్ ఆదిలారులపై దాడులు చేస్తున్న నిందితుల పై కేసు నమోదు చేసి అలాగె ఒక కేశవ పట్నం గ్రాముస్తుడు అల్తాఫ్ పై % కేసు పెట్టి నందుకు గౌరవ జిల్లా కలెక్టర్ గారికి జిల్లా %ఙ్రా% గారికి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ మరియు జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసిషన్ అధికారులు కృతజ్ఞతలు తెలిపినారు... ఇలాంటి సహాయ సహకారాలు ఎప్పటికి అటవీ శాఖ కి ఉండాలని ఆశిస్తున్నట్లు గా తెలిపినారు.. పెట్టడానికి సూచనలు ఇచ్చిన జిల్లా అటవీ శాఖ అధికారి గారికి అటవీ శాఖ అదికారులు కృతజ్ఞతలు తెలిపినారు

## గ్రీన్ ఫీల్డ్ నాగపూర్- హైదరాబాద్ హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్**



**కరీం నగర్ అక్టోబర్06( సమయం న్యూస్). :** తెలంగాణ రవాణా మరియు రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ ఆధ్వర్యంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించార మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుండి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కారిడార్ అభివృద్ధికై డిపిఆర్ తయారీ కోసం అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని గంగాధర, రామడుగు, కొత్తపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా ఈ కారిడార్ వెళున్నందున డిపిఆర్ తదితర వివరాల గురించి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో మహేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ - 2025"కి అద్భుత స్పందన

**హైదరాబాద్ అక్టోబర్06( సమయం న్యూస్). :** తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ %-% 2025" పోటీకి యువత నుండి అపూర్వమైన స్పందన లభించింది.ఈ పోటీకి 500కి పైగా షార్ట్ ఫిల్మ్, సాంగ్స్ సబ్మిషన్లు వచ్చాయి. రాష్ట్రంలోని యువ దర్శకులు, రచయితలు, టెక్నీషియన్లు ఈ పోటీలో పాల్గొని తమ ప్రతిభను చూపించారు.ఈ పోటీలో భాగంగా ఫిలిం మేకర్స్ తెలంగాణలోని ప్రజాపాలనపై సామాజిక అవగాహన కలిగించే షార్ట్ ఫిల్మ్ లతోపాటు, తెలంగాణ చరిత్ర, సాంస్కృతిక వారసత్వంను, బతుకమ్మ పండుగను ప్రతిబింబించేలా వీడియో సాంగ్స్ రూపొందించి పోటీకి పంపించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారు మాట్లాడుతూ ం

## చింతల్ లో చదరపు గజం భూమి రూ. 1.14 లక్షలు

**హాట్ కేకుల్లా అమ్ముడైన హౌసింగ్ బోర్డు భూములు**

**హౌసింగ్ బోర్డుకు రూ.44.24 కోట్ల మేర ఆదాయం**

**హైదరాబాద్ అక్టోబర్ 6( సమయం న్యూస్). :** తెలంగాణ హౌసింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో మరోసారి రికార్డు స్థాయి ధరలకు కొనుగోలు చేశారు. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్ లోని నివాస భూముల విక్రయాల నిమిత్తం సోమవారం నిర్వహించిన బహిరంగ వేలం ప్రక్రియలో చదరపు గజం భూమి ధర రూ.1,14,000 (లక్షా పధ్నాలుగు వేలు) పలికింది. 513 గజాల విస్తీర్ణంలోని హెచ్ ఐజి ఓపెన్ ప్లాట్ కు ఆఫ్ సెట్ ప్రైజ్ గా రూ.80 వేలు నిర్ధారించగా బహిరంగ వేలంలో చ.గజం రూ. 1.14 లక్షలకు కొనుగోలు చేసినట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. హెచ్ ఐ జి లోనే మరో 389 చ.గజాల విస్తీర్ణంలోని ఓపెన్ ప్లాట్ ను చదరపు గజానికి లక్ష రూపాయల ధర పలికిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మొత్తం 18 ఓపెన్ ప్లాట్లు, 4 ఫ్లాట్ల విక్రయానికి బహిరంగ వేలం వేయగా హౌసింగ్ బోర్డుకు సుమారు రూ.44.24 కోట్ల మేర ఆదాయం వచ్చింది. 27 మంది బిడ్డర్లు పాల్గొన్న ఈ వేలం పాటలో చదరపు గజానికి సగటున రూ.91,947 ధరకు కొనుగోలు చేశారని ఆయన తెలిపారు. కెబిహెచ్ బి , గచ్చిబౌలి పరిసరాల్లోని భూములకే అధిక ధరలు పలుకుతున్న నేపథ్యంలో చింతల్ ప్రాంతంలో కూడా చదరపు గజం ధర లక్ష రూపాయలు దాటడం విశేషం. నగరంలోని అన్ని ప్రాంతాల్లో నివాస భూములకు మంచి డిమాండ్ ఉందనడానికి ఇది నిదర్శనమని అంటున్నారు.


## కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ అక్టోబర్ 06( సమయం న్యూస్).** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాంపూర్ లోని వీఎమ్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, మడికొండ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపునకు ఈ రెండు విద్యాసంస్థల్లో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డివో రాథోడ్ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హనుమకొండ: సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఈవీఎం లను భద్రపరిచే గోదాం భవన నిర్మాణ తుది దశ పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తుది దశకు చేరుకున్న పనులను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### రెవెన్యూ అదనపు కలెక్టర్

## మండలాల్లో విస్తృత పర్యటన



**నవాబ్ పేట్, కోయిల్ కొండ హన్వాడ, మహబూబ్ నగర్ అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ**

**భూ భారతి దరఖాస్తులు పెండింగ్ పై సమీక్ష**

**మహబూబ్ నగర్ అక్టోబర్06( సమయం న్యూస్). :** భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఆదివారం ఆయన నవాబ్ పేట్, కోయిల్ కొండ హన్వాడ, మహబూబ్ నగర్ అర్బన్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఆయా మండల తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేశారు.మండల తహశీల్దార్,రెవెన్యూ సిబ్బందితో భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన పెండింగ్ దరఖాస్తుల పై,ఎలక్షన్ క్లెయిమ్స్ క్లియర్ చేయాలని ఆదేశించారు.

## "న్యూఇండియా పార్టీ"కి షోకాజ్ నోటీస్ జారీ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, అక్టోబర్ -06( సమయం న్యూస్).:** న్యూఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.

భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29-ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు.ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు.ివివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిందన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ాతెలిపారు.ల

07-10-25 Samayam_Layout 1 10/7/2025 4:59 AM Page 11



# సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ పై టీమిండియా కన్ను

**టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు!**

**బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం!**




వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో శుభారంభం చేసిన భారత్.. ఆఖరి పోరుకు సిద్దమైంది. శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఏకపక్షంగా సాగిన తొలి టెస్ట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్.. ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు వెస్టిండీస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు వెస్టిండీస్ బౌలర్లను భారత బ్యాటర్లు చితక్కొట్టారు. ఆఖరి టెస్ట్‌లోనూ ఇదే జోరును కొనసాగించి సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది.అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలోని వన్డే సిరీస్‌కు ఎంపికైన ప్రసిధ్ కృష్ణకు గేమ్ టైమ్ ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వాలనుకుంటే బుమ్రా జట్టులో కొనసాగుతాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు సాధించలేకపోయాడు.మరోవైపు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ క్రికెట్ స్టేడియం స్పిన్‌కు అనుకూలంగా ఉండనుంది. ఈ క్రమంలోనే టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనుంది. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో అక్షర్ పటేల్ బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలి టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ దక్కలేదు. అయితే అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. తొలి టెస్ట్‌లో విఫలమైన సాయి



సుదర్శన్‌ను తప్పించి దేవదత్ పడిక్కల్‌కు అవకాశం కల్పించే ఛాన్స్ ఉంది. అయితే ఒకే ఇన్నింగ్స్ వైఫల్యానికి సాయి సుదర్శన్‌ను పక్కనపెడుతారా? అంటే అవుననే కచ్చితంగా చెప్పలేం. మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు.

**వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా):**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

## వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!

భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు BCCI జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు. “అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది” అని ఆయన అన్నారు.విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది.గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే



యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు BCCI ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది.ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి. ఇద్దరు ఆటగాళ్లు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చురుకుగా ఉన్నారు, ఎందుకంటే వారు ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. కాబట్టి వారి పూర్తి దృష్టి పరిమిత ఓవర్లపై ఉంటుంది, అయితే సెలెక్టర్ల సందేశం స్పష్టంగా ఉంది, సీనియారిటీ కాదు, పనితీరు మాత్రమే జట్టులో చేరేందుకు పాస్‌పోర్ట్ అవుతుంది.కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు అప్పగించి కఠినమైన ఎంపిక విధానాన్ని అవలంబించడం ద్వారా, భారత క్రికెట్ భవిష్యత్తు యువ, ఫిట్‌గా ఉండే ఆటగాళ్ల చేతుల్లో ఉంటుందని బోర్డు సందేశం ఇవ్వాలనుకుంటోంది. ఈ నిర్ణయం అభిమానులకు ఆశ్చర్యం కలిగించవచ్చు, కానీ ఇది భారత జట్టులో పోటీని, పారదర్శకతను పెంచుతుంది.మరోవైపు చాలా రోజుల తర్వాత వన్డే ఆడబోతున్న విరాట్, రోహిత్ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అందుకే ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. భారత్ vs ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తుంది. ఇప్పుడు వన్డే జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రాకతో ఈ పోటీపై మరింత ఆసక్తి ఏర్పడింది. అక్టోబర్ 25, 2025న ఐకానిక్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మూడో వన్డే కోసం టికెట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. గంటల వ్యవధిలోనే టికెట్లు అమ్ముడైపోయాయి. అక్టోబర్ 29, 2025న చారిత్రాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్న తొలి ఇండియా vs ఆస్ట్రేలియా T20I టిక్కెట్లకు కూడా భారీ డిమాండ్ ఉంది.

# 221 పరుగులతో వైభవ్ సూర్యవంశీ శివతాండవం



వైభవ్ సూర్యవంశీ అండర్-19 క్రికెట్ కెరీర్ జోరుమీదుంది. అతను గత సంవత్సరం భారత అండర్-19 జట్టుతో అరంగేట్రం చేశాడు. కానీ, ఇప్పటివరకు ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుతో అతను ఆడిన క్రికెట్ చూస్తే.. అతను సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి ఆటగాళ్ల మాదిరిగానే కంగారూలతో ఆడటం ఆనందిస్తున్నాడని సూచిస్తుంది. ప్రత్యేకంగా రెడ్-బాల్ క్రికెట్ గురించి మాట్లాడితే, అంటే, మల్టీ-డే మ్యాచ్‌ల్లో చెలరేగిపోతున్నాడు. భారత అండర్-19 జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. అక్కడ అక్టోబర్ 7 నుంచి ప్రారంభమయ్యే రెండవ మల్టీ-డే మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో ఇది చివరి మ్యాచ్ కూడా అవుతుంది.వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై తన ఎక్కువ పరుగులు ఎలా సాధించాడో మీకు అర్థమవుతుంది. అంతే కాదు, అతని అత్యధిక సెంచరీలు, అత్యధిక సిక్సర్లు, బహుళ-రోజుల మ్యాచ్‌లలో ఉత్తమ సగటు కూడా ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపైనే ఉన్నాయి.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 కెరీర్‌లో ఐదు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో మూడు ఆస్ట్రేలియా అండర్-19తో, రెండు ఇంగ్లాండ్‌తో జరిగాయి. ఆస్ట్రేలియా అండర్-19తో జరిగిన మ్యాచ్‌లలో, అతను 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌పై అతని సగటు 22.50 మాత్రమే.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 మల్టీ-డే మ్యాచ్ కెరీర్‌లో మొత్తం 15 సిక్సర్లు కొట్టాడు. వాటిలో 12 ఆస్ట్రేలియాపైనే వచ్చాయి. అంటే, అతను ఇంగ్లాండ్‌పై కేవలం మూడు సిక్సర్లు మాత్రమే కొట్టాడు. ఈ 12 సిక్సర్లతో పాటు, వైభవ్ ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో 23 ఫోర్లు కూడా కొట్టాడు.వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు మల్టీ-డే మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. రెండూ ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగినవే. అతను ఆ సెంచరీలలో ఒకదాన్ని భారత గడ్డపై తన తొలి ఇన్నింగ్స్‌లోనే సాధించగా, రెండవది ప్రస్తుత ఆస్ట్రేలియా పర్యటనలో వచ్చింది.వైభవ్ సూర్యవంశీ రికార్డును చూస్తుంటే, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ లాగానే అతను ఆస్ట్రేలియాను ప్రేమిస్తున్నట్లు అనిపిస్తుంది . టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియాపై సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీలు సాధించాడు. వీవీఎస్ లక్ష్మణ్ గురించి మాట్లాడితే, అండర్-19 స్థాయిలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లలో 110.50 సగటుతో 441 ??పరుగులు చేశాడు. ఇప్పుడు, వైభవ్ సూర్యవంశీని చూస్తే, అతను కూడా ఈ ఇద్దరు దిగ్గజ బ్యాట్స్‌మెన్ అడుగుజాడల్లో నడుస్తున్నట్లు అనిపిస్తుంది. ప్రస్తుతం కారవాన్ అండర్-19 క్రికెట్‌కే పరిమితం అయినప్పటికీ, భవిష్యత్తులో టీమిండియా కోసం వైభవ్ సూర్యవంశీ కూడా అదే చేస్తున్నట్లు కనిపించవచ్చు.



# భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు

**ద్వైపాక్షిక పర్యటనల్లో టెస్ట్‌లు, టీ20లు ఎక్కువ**

**వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేదు**

**అందుకే కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పించారు**

**దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు**


వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేకపోవడంతోనే టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది సరైన నిర్ణయమేనని చెప్పిన గవాస్కర్.. భవిష్యత్తులో బ్యాడ్ న్యూస్ వినేందుకు అభిమానులు సిద్దంగా ఉండాలని హెచ్చరించాడు. అంతర్జాతీయ వన్డేల షెడ్యూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడటం సందేహంగా మారిందని చెప్పాడు.తాజాగా ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ 2025 ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని చెప్పాడు. ‘వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో రోహిత్ శర్మ ఆడుతాడో లేదో తెలియదు. ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్యాలెండర్‌ను చూస్తే.. భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు. ద్వైపాక్షిక పర్యటనల్లో ఎక్కువగా టెస్ట్‌లు, టీ20లు ఉన్నాయి.ఏడాదికి 5-7 వన్డేలు మాత్రమే ఆడితే.. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీకి కావాల్సిన ప్రాక్టీస్ లభించదు. జట్టులో అతని స్థానంపై స్పష్టత లేకపోవడంతోనే శుభ్‌మన్ గిల్‌ను సారథిగా సిద్దం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. జట్టు ఆలోచనే ఇది. వ్యక్తిగతంగా రోహిత్ చాలా సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్‌ను గెలిపించాడు. అతని కెప్టెన్సీ గురించి మరో ఆలోచన లేదు. కానీ అతను కూడా ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నాడు. ఎందుకంటే మెగా టోర్నీకి ఓ యువ సారథిని సిద్దం చేయడం కీలకం. సెలెక్షన్ కమిటీ ఇదే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుంది. కోహ్లీ, రోహిత్ నిబద్దత చూపకపోతే.. వచ్చే రెండేళ్లలో మరిన్ని బ్యాడ్ న్యూస్ వినేందుకు సిద్దంగా ఉండాలి. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగాలంటే కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీని ఆడాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే వారు వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు.’అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

## టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్

కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు.భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%జూహీూ%) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గమనార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30 బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది.సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో చౌహాన్ స్ట్రైక్ రేట్ 351.21గా నిలిచింది. చౌహాన్ భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి.ఉర్విల్ పటేల్ ఒక భారతీ-య క్రికెటర్. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, అలాగే నైపుణ్యం కలిగిన వికెట్ కీపర్. అతను గుజరాత్ తరపున దేశీయ క్రికెట్ ఆడుతున్నాడు. %ఖూా% 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (తరపున అతను మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఉర్విల్ పటేల్ అక్టోబర్ 17, 1998న గుజరాత్‌లోని మెహ్సానాలో జన్మించాడు. 2024%-%25 సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఉర్విల్ పటేల్ ఆరు ఇన్నింగ్స్‌లలో 78.75 సగటు, సుమారు 229.92 స్ట్రైక్ రేట్‌తో 315 పరుగులు సాధించి వార్తల్లో నిలిచాడు. ఉర్విల్ పటేల్ 50 టీ20 మ్యాచ్‌లలో 1,230 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వికెట్ కీపింగ్‌లో, అతను 37 క్యాచ్‌లు తీసుకున్నాడు. ఆరు స్టంపింగ్‌లు చేశాడు.

07-10-25 Samayam_Layout 1 10/7/2025 4:59 AM Page 12






# గృహిణి అని గర్వంగా చెప్పండి

## నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్

బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది.ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు. అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.




# మహానటిలో ఏఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.

# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత

## మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.




# నటుడు విజయ్ కారుకు ప్రమాదం

## జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఘటన



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 6:** హీరో విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి దగ్గర ముందు వెళ్తోన్న బొలెరో వాహనం సడెన్ బ్రేక్ వేయడంతో విజయ్ కారు ఢీ కొట్టింది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విజయ్ పుట్టపర్తి వెళ్లి తిరిగి హైదరాబాద్ తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విజయ్ ఆదివారం పుట్టపర్తిని దర్శించుకున్నారు. తిరిగి హైదరాబాద్ వచ్చేటపుడు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లు దగ్గరకు రాగానే విజయ్ కారు ప్రమాదానికి గురైంది. విజయ్ దేవర కొండ డ్రైవర్ అందే శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటన తర్వాత మరో కారులో విజయ్ దేవరకొండ హైదరాబాద్ కు వెళ్లారు. విజయ్ ,రష్మిక నిశ్చితార్థం వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శన సమయంలో విజయ్ చేతికి ఉన్న రింగ్ వైరల్ అవుతోంది. విజయ్,రష్మిక ఎంగేజ్ మెంట్ రింగ్ అని అందరు చర్చించుకుంటున్నారు. విజయ్ తన నిశ్చితార్థం తర్వాత తొలిసారిగా బహిరంగ ప్రదేశంలో కనిపించడం, అదీ తన కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లడం... ఈ రెండు సంఘటనలూ అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆయన కుడిచేతి ఉంగరం వేలికి మెరుస్తున్న రింగ్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ రింగ్ బంధమే విజయ్-రష్మిక నిశ్చితార్థానికి బలమైన ఆధారాన్ని ఇస్తోందని నెటిజన్లు గట్టిగా నమ్ముతున్నారు

# బద్రీనాథ్‌ను దర్శించుకున్న రజనీకాంత్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** హిమాలయాల పర్యటనలో ఉన్న ప్రముఖ నటుడు రజనీకాంత్ సోమవారం బద్రీనాథ్ ఆలయాన్ని సందర్శించారు. ఆయన దేవాలయానికి వెళ్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం రిషికేష్‌ను సందర్శించిన తలైవా రోడ్డు పక్కన సాదాసీదాగా ఆహారం తింటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. సింప్లిసిటీకి మారుపేరు అంటూ అభిమానులు, నెటిజన్లు కొనియాడారు. రజనీకాంత్‌కు ఆధ్యాత్మిక చింతన ఎక్కువనే సంగతి తెలిసిందే. ఏటా ఆయన హిమాలయాలకు వెళుతుంటారు. ఇటీవల 'కూలీ'తో ప్రేక్షకులను పలకరించిన రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్ 2' లో నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకుడు. 'జైలర్'లో కనిపించి మెప్పించిన ప్రముఖ నటులు మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, జాకీ ష్రాఫ్ సీక్వెల్‌లోనూ నటిస్తుండగా.. ఈసారి వారితోపాటు బాలకృష్ణ కూడా కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి పై కేంద్ర ప్రభారి అధికారిసోలామన్ అరోకియా రాజ్ ఐఏఎస్ సమీక్షా సమావేశం

**కొత్తగూడెం అక్టోబర్06(సమయం న్యూస్).** : ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు స్థితిని సమీక్షించడానికి, కేంద్రప్రభారి అధికారి సోలామన్ అరోకియా రాజ్ ఐఏఎస్, అదనపు కార్యదర్శి, ఆర్థిక వ్యవహారాల శాఖ, సోమవారం జిల్లా పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన జిల్లా ప్రధాన కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, వ్యవసాయ, మహిళా మరియు ఇతర అభివృద్ధి సంబంధిత కేంద్రాలను పరిశీలించిన తర్వాత, ఐడిఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు. విద్యా రంగంలో ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు పర్యవేక్షణతో అందించడం, పాఠశాలల్లో ఔషధ మొక్కల పెంపకం, విద్యా ప్రమాణాలను పెంపొందించే చర్యలు చేపట్టడం వంటి విషయాలను కలెక్టర్ వివరించారు. ఆరోగ్య రంగంలో తల్లి–పిల్లల ఆరోగ్యం, నూతన బ్లడ్ బ్యాంకుల స్థాపన, ఆధునిక వైద్య పరికరాల సమకూర్పు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మేళవించిన వైద్య సేవల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో మునగా, వెదురు అజోల్ల, పుట్టగొడుగుల సాగు, చేపల పెంపకం యూనిట్లు, బయోచార్ తయారీ ఫామ్ పౌండ్ల నిర్మాణం వంటి పథకాల అమలు, అశ్వరావు పేటలో జీవ వనరుల కేంద్రం ఏర్పాటు మరియు మహిళా సంఘాల అభివృద్ధికి కల్పిస్తున్న సదుపాయాలపై స్పష్టంగా వివరించారు. సమావేశంలో కేంద్రప్రభారి అధికారి సోలామన్ ఆరోకియా రాజ్ ఐఏఎస్ మాట్లాడుతూ.. ప్రతి శాఖ నిరంతరం పర్యవేక్షణ, సమగ్ర సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒక ఆకాంక్షిత జిల్లా కాబట్టి, ప్రతి అభివృద్ధి సూచికపై సమగ్ర దృష్టి పెట్టి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే విధంగా కార్యాచరణ కొనసాగించాల్సినదని స్పష్టంగా పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రాజాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**మండల కేంద్రం లో పి.హెచ్.సి,అంగన్ వాడి ,చౌకధర దుకాణం,జడ్.పి.ఉన్నత పాఠశాల,తహశీల్దార్ ఏ కార్యాలయం ను తనిఖీ చేసిన కలెక్టర్**

**మహబూబ్ నగర్ అక్టోబర్06( సమయం న్యూస్).**

పి.హెచ్.సి డాక్టర్ లు,వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాజాపూర్ మండలం లో విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేశారు.

మండల కేంద్రంలో పి. హెచ్. సి, అంగన్వాడి కేంద్రం, చౌక ధర దుకాణం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహశీల్దార్ కార్యాలయం ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. తొలుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేశారు. ఓ.పి. వివరాలు అడిగి అడిగి తెలుసుకున్నారు.పి. హెచ్.సి.లో రికార్డ్ లను పరిశీలించారు వైద్య సిబ్బంది వివరాలు గురించి తెలుసుకున్నారు ల్యాబ్ టెక్నీషియన్స్ లేరని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మండల స్టాక్ పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

మండల కేంద్రం లో అంగన్వాడీ కేంద్రం-4ను తనిఖీ చేశారు. ఎంతమంది పిల్లలు, గర్భిణీలు బాలింతలు వస్తున్నారు అని ఆరా తీశారు. పిల్లలు బలహీనంగా ఉన్నారు పిల్లలకు బాలామృతం, గుడ్లు ఇస్తున్నారా. పిల్లల కోసం వండిన అన్నం, పప్పు, గుడ్లు ను పరిశీలించారు పప్పులో కొద్దిగా ఆకుకూర తక్కువ ఉంది అని చెప్పారు. అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ లు ,బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు వర్షంటలో బాగంగా చౌక ధర దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను పరిశీలించారు. . అక్కడికి వచ్చిన జనాలతో మాట్లాడుతూ బియ్యం ఎలా ఉన్నాయి ? మంచిగానే ఉన్నాయి లబ్దిదారులు కలెక్టర్ కు తెలిపారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ముందుగా పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఏంటి ఇంత తక్కువ మంది ఉన్నారు మొత్తం విద్యార్థులు హాజరు గురించి తెలుసుకున్నారు.. 10వ తరగతిలో విద్యార్థుల సంఖ్య,ఉత్తీర్ణత శాతం ఫలితాలు గురించి అడిగారు. ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాగించాలని, నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, అన్నారు విద్యార్థులతో మాట్లాడుతూ అక్షయ పాత్ర ద్వారా వచ్చిన భోజనం ఎలా ఉంది? స్పెషల్ క్లాసెస్ జరుగుతున్నాయా?, ఈరోజు ఏ క్లాస్ ఉంది ?అని విద్యార్థులను అడిగి సమాధానాలు రాబట్టారు అక్షయపాత్ర ద్వారా వచ్చిన భోజనం అంత బాగా లేదని అని స్పెషల్ క్లాస్ జరుగుతున్నాయని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు ఏ ఏ సబ్జెక్టుల లో ఇబ్బందిగా ఉంది అని అడిగారు. గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం కొంత కఠినంగా ఉన్నాయని తెలిపారు 10వ తరగతి తెలుగు మీడియం లహిరి పాఠ్యాంశాలు చదివించారు తర్వాత తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం ముఖ్యంగా ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలకు ఎక్కువ సంఖ్యలో ప్రజలు రావడం కలెక్టర్ గమనించారు. కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ కి మీరు "మీ సేవ" ద్వారా దరఖాస్తు చేసుకుంటే జారీ చేయడం జరుగుతుందని,కార్యాలయ చుట్టే తిరగవలసిన అవసరం లేదని తెలిపారు. రిజిస్ట్రేషన్స్ గురించి తెలుసుకున్నారు భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా భూ సమస్యలను పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు



# సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్‌పై దాడికి యత్నం.. అసలు కోర్టు లోపల ఏం జరిగింది

**ఢిల్లీ అక్టోబర్06( సమయం న్యూస్).** : సుప్రీంకోర్టులో సోమవారం ఉదయం కార్యకలాపాలు ప్రారంభమవుతున్న సమయంలో ఓ న్యాయవాది ప్రవర్తన వివాదాస్పదమైంది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్‌పైకి ఆయన ఒక వస్తువేదో విసరడానికి ప్రయత్నించారని 'లైవ్ లా' పేర్కొంది. ఈ అనూహ్య ఘటనతో కోర్టు హాల్‌లో కొద్ది నిమిషాల పాటు గందరగోళం ఏర్పడిందని 'లైవ్ లా' రాసింది. సీజేఐతో పాటు ఇతర న్యాయమూర్తులు ఉన్న కోర్టు హాల్‌లో నినాదాలు చేస్తున్న ఆ వ్యక్తిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకొని కోర్టు హాల్ బయటకు తీసుకెళ్లారని 'ఏఎన్ఐ' వార్తా సంస్థ పేర్కొంది. 'లైవ్ లా' తెలిపిన వివరాల ప్రకారం... ఆ వ్యక్తి 'సనాతన ధర్మానికి అవమానం కలిగితే భారతదేశం సహించదు' అంటూ నినాదాలు చేశారని ప్రత్యక్ష సాక్షి అయిన మరో న్యాయవాది చెప్పారు.

ఆ వ్యక్తి షూ విసరడానికి ప్రయత్నించాడని ప్రత్యక్షంగా చూసిన కొంతమంది చెబుతుండగా... అతను కాగితాన్ని చుట్టి విసిరినట్లుగా కనిపించిందని మరికొందరు చెప్పారు.

# కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలు పరిశీలించండ

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**సిపిపిఎఫ్ లో భాగం గా శక్తి, పి డబ్ల్యు సి ఏజెన్సీ ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్...**

**80- 100 టన్నుల బయో గ్యాస్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించాలన్న మేయర్...**

**కమిషనర్ తో కలిసి దృశ్య మాధ్య సమీక్ష లో పాల్గొన్న మేయర్...**



**వరంగల్ అక్టోబర్06( సమయం న్యూస్).** : నగరం లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సి బి జి)ఏర్పాటుకు గల అవకాశాలు పరిశీలించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం క్లైమేట్ ప్రాజెక్ట్ ప్రిపరేషన్ ఫెసిలిటీ (సిపిపిఎఫ్)లో భాగం గా శక్తి, పి డబ్ల్యు సి ఏజెన్సీ లు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమానికి మేయర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరం లో 80 – 100 టన్నుల సామర్థ్యం గల బయో మిథనైజేషన్ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అందుకు అనుగుణం గా డి పి ఆర్ తయారు చేయాలని ఇందుకోసం రెండు ఏజెన్సీ లతో కార్పొరేషన్ ఒప్పందం కుదుర్చుకొని డి పి ఆర్ తయారీ కోసం కృషి చేయడం జరుగుతుందని ఇందుకోసం వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఇరు ఏజెన్సీ లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందజేశారని ఇందుకోసం నగరంలో అవలంబించే శానిటేషన్ విధానాలు వారు సూక్ష్మ స్థాయి లో పరిశీలన చేసి ప్రజల సహకారం తో పాటు తడి పొడి చెత్తను వేరు చేసి అందజేయడానికి ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అంశాలను వారు సూచించడమే కాకుండా చెత్త సేకరణ లో భాగం గా కమర్షియల్ చెత్త సేకరణ, హౌస్ హోల్డ్ ల సహకారం, చెత్త రవాణ తీరు, డంప్ యార్డ్ కు తరలించే పద్ధతులు అధ్యయనం చేస్తారని ప్లాంట్ ఏర్పాటు కు సంబంధించి మన కెపాసిటీ కి అనుగుణం గా 10 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని ఇట్టి ప్లాంట్ రూపకల్పనలో పి పి పి మోడ్ విధానాన్ని అవలంబిస్తారని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ – 2016 ప్రకారం గా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని డి పి ఆర్ సిద్ధం చేస్తారని ఈ సందర్భం గా మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు మహేందర్ రవి కుమార్ సంతోష్ బాబు డి ఈ శివానంద్ తో పాటు ఎన్ ఐ యు ఏ కో- ఆర్డినేటర్ అనురీత పి డబ్ల్యు సి మేనేజర్ రాహుల్ జీ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ నెలాఖరు వరకు యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యూరియా పంపిణీ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, అక్టోబర్ 06( సమయం న్యూస్).** : వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పీక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండింగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ , శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, రిజ్వాన్ భాషా షేక్, జిల్లా అధికారులతో కలసి అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్షా సమావేశం**

**హన్మకొండ అక్టోబర్ 06( సమయం న్యూస్).** : స్థానిక సంస్థల ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వరంగల్,హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరీష్, రిజ్వాన్ భాషా షేక్, డిసిపిలు, ఏసీపీలు, జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్ పోస్టుల ఏర్పాటు, బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై పోలీస్ కమిషనర్, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీసీపీలు, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈవోలు, ఆర్డీవోలు, ఏసీపీలతో సమీక్షించారు.




ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. గత ఎన్నికల నిర్వహణలో అనుసరించిన విధానం, నమోదైన కేసులపై పరిశీలన చేయాలని అధికారులకు, ఏసీపీలకు కమిషనర్ సూచించారు. రూట్ లు, జోన్ల వారిగా మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. జిల్లాల సరిహద్దుల్లో చెక్ పోస్టు లను, ఎస్ఎస్టీ బృందాలను ఏర్పాటు చేసి డబ్బు, మద్యం తరలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి చర్చించిన అంశాలలో పోలీస్ శాఖ తరపున చేయాల్సిన అన్ని చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. రూట్ మ్యాపులను ఎంపీడీవో లు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న రెండు రెవెన్యూ డివిజన్ల వారిగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. చెక్ పోస్ట్, ఎస్ఎస్ టి బృందాలు తనిఖీలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు నియమించు సిబ్బంది, పోలింగ్ కేంద్రాల, రూట్ ల ఏర్పాటు పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలన్నారు. మండల స్థాయిలో సజావుగా ఎన్నికల నిర్వహణపై సమీక్ష చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి సంధ్యారాణి, జడ్పీ సీఈఓ లు రవి, రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారులు కల్పన, లక్ష్మీ రమాకాంత్, సస్యరూప, ఆర్డీఓ ఉమారాణి, ఇతర అధికారులతో పాటు ఏసీపీలు పాల్గొన్నారు.